ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375. ★★★ Telephone : 1343.

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్
లైన్ బ్లాకులు
సకాలంలో చేసిఇవ్వగలము
ప్రకటనల కొరకు సంప్రదించండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందారేట్లు

	సింగిల్ కాపీలు రు. పై.	లోకల్ కాపీలు రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

పత్రికా కార్యాలయం నందలి :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

120052

సంపుటి 2 :: సంచిక 262 | విజయవాడ, మార్చి 27, 1962 మంగళవారం | 4 పేజీలు :: 7 నయాపైసలు

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఒక కోటి అదనపు గ్రాంటు

1961-62 వ సంవత్సరంలో అయిదు కోట్లకు పైగా ఖర్చునిమిత్తం సప్లిమెంటరీ డిమాండులను

అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ మంత్రి వెల్లడి

మధ్యతరగతి కుటుంబాల గృహ నిర్మాణ పథకానికి అప్పుల మంజూరుకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26—

1961-62 వ సంవత్సరంలో మొత్తం 5,13,96,400 రూపాయల మేరకు ఖర్చును మంజూరు చేయాలని కోరుతూ నేడు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి తరపున ప్రణాళిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు సప్లిమెంటరీ డిమాండులను ప్రతిపాదించారు.

ఈ డిమాండులపై శాసనసభలో రెండు రోజుల పాటు చర్చ జరుగుతుంది.

ఈ సప్లిమెంటరీ డిమాండులలో దాదాపు కోటి రూపాయల సొమ్మును నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు అదనపు గ్రాంటుగా కేటాయించడం ఒక ముఖ్యవిశేషం.

తమ నివేదికలో అదనపు గ్రాంట్ల అవసరాన్ని వివరిస్తూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 1961-62 వ సంవత్సరపు బడ్జెట్‌లో 9 కోట్ల 47 లక్షలు కేటాయించారని, అందులో ఆరు కోట్ల 8 లక్షల రూపాయల సొమ్ము జనవరి ఆఖరువరకు ఖర్చుచేయడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

పోతే, ఈ ఆర్థిక సంవత్సరాంతం వరకు రెండు కోట్ల 66 లక్షల రూపాయల సొమ్ము ఖర్చుచేయ వలసివున్నదన్నారు.

కాని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని ముమ్మరంగా సాగుతున్నందువల్ల ఒక కోటి 15 లక్షల 16 వేల రూపాయల సొమ్మును అదనపు గ్రాంటులలో కేటాయించారన్నారు.

మిగిలినఖర్చు అంశాలలో జనరల్ ఎన్నికలలో పోలీస్ బందోబస్తు చేయడానికి ఆదిలో బడ్జెట్టులో 20 లక్షలు కేటాయించారని, దానిలో అయిదులక్షల 39 వేల నాలుగు వందల రూపాయలసొమ్ము సేవింగ్స్‌నుంచి కేటాయింప బడిందని ఆయన తెలిపారు.

మిగిలిన 14 లక్షల 60 వేల ఆరువందల రూపాయలసొమ్ము అదనపు డిమాండ్ ద్వారా కోరడం జరుగు తున్నదని ఆయన చెప్పారు.

రాజధాని నగరం సమీపాన స్థాపింపబడుతున్న కృత్రిమ ఔషధాల ఫ్యాక్టరీ, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలకు కెమికల్ ఇంజనీర్లు కావలసి వున్నారని, అందువల్ల ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో ఈ కోర్సులో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను పెంచడం జరుగుతున్నదని. కెమికల్ ఇంజనీరింగ్ కోర్సును శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

వాటికయ్యే ఖర్చును అదనపు గ్రాంట్లులో కోరారు.

హార్బిలీ కొండలో గవర్నర్‌కు, ఆయన నివ్వబంధికి భవనాలు నిర్మించడానికి 7 లక్షల 47 వేల 9 వందల రూపాయల సొమ్ము కోరినట్టు కూడా ఆయన తెలియజేశారు.

మధ్యతరగతి కుటుంబాల గృహనిర్మాణం కోసం 13 లక్షల 57 వేల రూపాయల సొమ్మును కేటాయించారు. గృహనిర్మాణ సంస్థద్వారా ఇళ్ళు కట్టడానికి ఈ సొమ్మును వినియోగిస్తారు.

ఈ సంవత్సరంలో రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రభుత్వం ఎప్పుడూ ఓవర్ డ్రాఫ్టు తీసికొంటున్నట్టు పేర్కొనబడింది.

ఈ ఓవర్ డ్రాఫ్టు మొత్తాన్ని సాధ్యమైనంత వరకు ఈ ఆర్థికసంవత్సరం ముగిసేలోగా తిరిగి ఇచ్చివేయడానికి 61 లక్షల 59 వేల 4 వందల రూపాయల సొమ్మును ఈ డిమాండులలో ప్రత్యేకించారు.

వివిధ సంస్థలనుంచి తీసుకున్న ఋణాలను చెల్లించడానికి కొంతసొమ్ము కేటాయించారు.

నేడు అసెంబ్లీలో 1956-57, 1957-58 సంవత్సరాలకు సంబంధించిన అప్రోప్రియేషన్ అకౌంట్‌ను కూడా సమర్పించారు.

ఈ అకౌంట్‌ను సభవారి ముందు ప్రవేశపెట్టి, వారి అంగీకారాన్ని పొందవలసిందిగా 1960-61 లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీవారు సిఫారసు చేసినందున ఇప్పుడు దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది.

తర్వాత దానిపైన చర్చ ప్రారంభమైంది. అది రెండు రోజులపాటు జరుగుతుంది.

కృష్ణా గోదావరి నదీజలాల సమస్య

ఆంధ్రముఖ్యమంత్రి సూచనకు శ్రీ కంఠి ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, మార్చి 26 — నదీజలాల విషయమై ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సూచించిన ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశమునకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. ఆర్. కంఠి ఆమోదిస్తూ దీనికిపూర్వ రంగంగా ఆయా రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు సమావేశమై విషయాలను చర్చించాలని కోరారు.

ఈ విషయాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కంఠి పత్రికా విలేకరులతో అన్నారు.

మైసూరు ప్రాంతంలో జీపు ప్రమాదం

మున్సిపల్ కౌన్సిలర్ మృతి; ఇద్దరు శాసన సభ్యులకు గాయాలు

మైసూరు, మార్చి 26—మైసూరు శాసన సభా సమావేశానికి వెడుతున్న ఒక జీపు తుమకూరు దగ్గిర ఒక ఎద్దుతో ఢీకొనగా అందులోవున్న చిత్రదుర్గం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ యస్. సుబ్రహ్మణ్యం అక్కడే మరణించాడు. జీపులో వున్న మరిద్దరు శాసనసభ్యులు శ్రీ దుగ్గప్ప, శ్రీ శివప్పగార్లు, డ్రైవరు తుమకూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఒక ఎద్దుబండిని దీకొంటుందేమో నన్న అనుమానంతో జీపును తప్పించేప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగిందట.

తాండ్ర చెట్టును నరికిన వ్యక్తి మరణం

మైసూరులో విచిత్ర సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, మార్చి 26— మైసూరు ప్రాంతంలో బాగేపల్లి తాలూకాకు చెందిన చేకూరు గ్రామ రైతు ఒకడు ఆ గ్రామ సమీపంలో వుండే ఆడవిలో ఒక తాండ్ర చెట్టును వంట చెరకు కోసం నరుకుతూ వుండగా స్పృహ తప్పి పడిపోయాడుట. తిరిగి స్పృహ రాగానే మరల మ్రానును పూర్తిగా నరికి ఇంటికి పట్టుకువెళ్ళిన కొంతసేపటికి మరల స్పృహ తప్పి పడిపోయి మరణించాడట.

తాండ్ర చెట్టులో శనైశ్చరుడు ఉంటాడని, ఇక్కడ ఒక నమ్మకట. అందుకే ఈ చెట్టును ఎవరూ నరకరని. ఈ రైతు అందువల్లనే మరణించాడని భావిస్తున్నారు.

కర్నూలులో ఆనకట్ట నిర్మాణం సమస్య

పాకిస్తాన్‌కు ఇండియా నిరసన తెలిపినట్టు ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26— పాకిస్తాన్, ఇండియాతో సంప్రదించకుండానే ఏకపక్షంగా కర్నూలులో ఆనకట్టను నిర్మించినందుకు భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ హేమ్ బారువా ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ ఉభయదేశాలమధ్య ఒప్పందం జరిగినవిధంగా, ఆనకట్ట నిర్మాణంవల్ల భారత భూ భాగంలో ఎంత భూమిపోతుందో సర్వే జరుపకుండానే ఆనకట్ట నిర్మాణాన్ని పూర్తి చేసినందుకు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తీవ్ర ఆక్షేపణ తెలియజేసినదని చెప్పారు. దానిపై స్పీకర్ వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

తూర్పు ఉత్తర ప్రదేశ్‌లోని 33 పంచదార ఫ్యాక్టరీలలో అత్యధికభాగం తాము కోరిన కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయని పక్షంలో వచ్చే సీజన్‌నుంచి మూసివేయడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నదని గోరఖ్‌పూరు వార్త.

తాత్కాలికపు బడ్జెట్టుపై అసెంబ్లీలో చర్చప్రారంభం

లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కృషిచేయాలని శ్రీ తెన్నేటి హెచ్చరిక

మద్యనిషేధాన్ని రద్దుచేయాలని ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26—

రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికపు బడ్జెట్టు చర్చలో నేడు తెన్నేటి విశ్వనాథంగారు మాట్లాడుతూ లంచగొండితనాన్ని నిర్మూలించ వలసిన ఆవశ్యకతను గురించి గట్టిగా హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు తాత్కాలికపు బడ్జెట్టుపై మూడు రోజుల చర్చనుకాక కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వేములపల్లి కృష్ణ ప్రారంభించారు.

శ్రీ తెన్నేటి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :-

గత రెండేళ్ళుగా ప్రభుత్వ కార్యక్రమాలు స్తంభించి పోయాయని ఈమధ్య ఒక మంత్రి అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గా శ్రీ సంజీవరెడ్డి వచ్చిన తర్వాత మెరుగు పడుతుందని ఆశిద్దాము.

"నిజానికి గత రెండేళ్ళుగా మాత్రమే కాక గత ఏడేళ్ళుగా ప్రభుత్వ కార్యక్రమాలు స్తంభించిపోవడం జరిగింది. ప్రభుత్వ పద్ధతి మారాలిగాని నాయకులు మారినంత మాత్రాన ఏమీ ప్రయోజనం వుండదు. ప్రభుత్వ పద్ధతి మారకపోతే, ప్రభుత్వం పైనే కాకుండా, శాసనసభ్యులపై కూడా ప్రజలకు అపనమ్మకం కలుగుతుంది. కాపున ప్రజలలో నిరాశా భావాన్ని తొలగించడానికి లంచగొండి తనాన్ని నిర్మూలించడం అవసరం. అది సాధ్యంకాకపోయినా, దానిని తగ్గించాలని, హెచ్చుస్థాయిలో రాష్ట్రస్థాయిలోకూడా దానిని తగ్గించాలని కోరుతున్నాను.

"లంచగొండితనం నిరోధక శాఖ, సెంట్రల్ ప్రభుత్వం ఇంటెలిజెన్స్ శాఖవారు కూడా చిన్నచిన్న ఉద్యోగులనే కాని, పెద్దవారిని పట్టుకొనడంలేదు.

"పరిపాలన యంత్రాంగంలో మనము చేసే శాసనాలు లంచగొండితనాన్ని హెచ్చించడానికి దారితీయకుండా వుండేటట్టు పరిశీలించడానికి తాను సిద్ధంగా వున్నాం తూర్పు జర్మనీ నాయకుడు హెర్ బార్ ఉల్‌బ్రైట్ చేసిన ప్రకటన దృష్ట్యా ఈ సూచనా చేశం జరిగింది

ఉల్‌బ్రైట్ ప్రకటనపై నిరాయుధీకరణ సభకు హాజరౌతున్న అమెరికా ప్రతినిధి వర్గం వారు ఎట్టి వ్యాఖ్య చేయనప్పటికీ వాషింగ్టన్‌లో అధికారులు మాత్రం ఎట్టి ఆసక్తిని కనపరచలేదు.

మద్య నిషేధంవల్ల లంచగొండితనం, అవినీతి పెరిగాయి. కాపున లంచగొండితనాన్ని తగ్గించాలంటే మద్యనిషేధాన్ని రద్దు చేయాలి నేను లోగడ మద్య నిషేధాన్ని కోరినవాణ్ణే. కాని ఈ చట్టం అమలు పరచే పద్ధతిమూలాన్నే ప్రజలు ఈ చట్టానికి వ్యతిరేకులుగా వున్నట్టు తేలుతున్నది. కాపున ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలి.

మద్య నిషేధాన్ని రద్దుచేయాలనికోరుతూ ప్రతిపాదించదలచానను. దానిపై కాంగ్రెసు సభ్యులకు వోటింగ్ స్వేచ్ఛ ఇవ్వాలని కోరుతున్నాను.

"మద్యనిషేధంవల్ల అవినీతి పెరుగుతున్నదని తెలిసి కూడా మనము మేలుకోకపోతే ఇది అనేక రంగాలకు వ్యాపిస్తుంది.

"ముఖ్యమంత్రి మొదలుకొని పంచాయతీ అధ్యక్షుని వరకు విచక్షణాధికారాలు వుండడంవల్ల అవినీతికి దోహదం చేస్తున్నది.

"అనేక స్థాయిలో రాజకీయపు పలుకుబడి అవినీతికి దారితీస్తున్నది. ప్రభుత్వం ఋణాలను వసూలు చేయడంలో కూడా ప్రజలపై ఒత్తిడి తీసికొని రావడం జరుగుతున్నది.

[మిగతా 2 వ పేజీలో]

బెలూన్ ఊదుతూ బాలుని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మార్చి 26—హైదరాబాదుకు చెందిన హుమాయిలో కోటంది రామిరెడ్డి అనే 12 సంవత్సరాలు వయసు కలిగిన బాలుడు బెలూనును పెద్దగా ఊదాడుట. అది పగిలిపోయి ఒక రబ్బరు ముక్క గొంతుకలోకి పోయి చిక్కుకొని, ఉక్కిరి బిక్కిరి అవుతుండగా వైద్య సహాయానికి తీసుకు పోయాడు. కాని, వైద్య సహాయం జరిగే లోపుగానే బాలుడు మరణించాడని తెలుస్తున్నది. తల్లి దండ్రులకు ఒక్కడే కొడుకు.

పశ్చిమ బెర్లిన్ విమాన మార్గాల సమస్య

సోవియెట్ - అమెరికా ప్రతినిధుల చర్చలు

జెనీవా, మార్చి 26— సోవియెట్ ఉప విదేశాంగమంత్రి, జర్మనీ వ్యవహారాల నిపుణుడు అయిన వ్లాడిమిర్ సెమ్యోనొవ్, నిన్న ఇతర సోవియెట్ అధికారులతో కలసి బెర్లిన్, తదితర యూరోపియన్ వ్యవహారాలను చూస్తున్న అమెరికా ఉప విదేశాంగ మంత్రి కొహెలర్‌ను కలుసుకున్నారు.

పశ్చిమ బెర్లిన్‌కు వెళ్ళే మార్గాల సమస్యలను పరిష్కరించడానికి అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సంస్థను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించడానికి తాను సిద్ధంగా వున్నాం తూర్పు జర్మనీ నాయకుడు హెర్ బార్ ఉల్‌బ్రైట్ చేసిన ప్రకటన దృష్ట్యా ఈ సూచనా చేశం జరిగింది

ఉల్‌బ్రైట్ ప్రకటనపై నిరాయుధీకరణ సభకు హాజరౌతున్న అమెరికా ప్రతినిధి వర్గం వారు ఎట్టి వ్యాఖ్య చేయనప్పటికీ వాషింగ్టన్‌లో అధికారులు మాత్రం ఎట్టి ఆసక్తిని కనపరచలేదు.

న్యాగినీ ప్రాంతంలో స్వల్ప భూకంపం

షిల్లాంగ్, మార్చి 26 — ఇక్కడకు సుమారు 4,090 మైళ్ళదూరంలో తూర్పుగా న్యాగినీ ద్వీపం ప్రాంతంలో ఈ నెల 24 వ తేదీ సాయంత్రం 6-40 గంటలకు స్వల్పమైన భూకంపం సంభవించినట్టు, ఇక్కడి పరిశోధనా కేంద్రం రికార్డు చేసిందని తెలియవచ్చింది.

"తనకు చెందిన భూభాగాన్ని ఇండియా ఏమాత్రం వదలుకోనబోదు"

—లోకసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26—

తనకు చెందిన భూభాగాన్ని కాని, తనదేనని వాదిస్తున్న ప్రాంతాన్నిగాని, భారతదేశం కోల్పోజాలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో పునరుద్ఘాటించారు.

భారత భూభాగాన్ని దేనినీ కోల్పోవలసిరాదని హామీ ఇవ్వాలని శ్రీ రామారెడ్డి అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ పై విధంగా సమాధానమిస్తూ ఒక ప్రాంతం భారత దేశానికి చెందినదో కాదో తెలుసుకొనడానికి చర్చలు జరపడం అవసరమని అన్నారు.

చైనా ప్రభుత్వ వైఖరి దృష్ట్యా చిన్న చిన్న విషయాలకు కూడా చర్చలు జరపడానికి ఇండియా సిద్ధంకావలసిందేనా అని శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ ఇతరుల విధానాలు ఎలా వున్నప్పటికి మనం న్యాయమైనదిగా లోచిన ప్రతిదానిని గురించి చర్చించవలసి వున్నదని చెప్పారు.

అక్సాయ్ చిన్‌రోడ్‌ను కొలుకిచ్చే విషయంపై వాషింగ్టన్ పోస్టు విలేకరి జరిపిన ఇంటర్వ్యూను గురించి ప్రస్తావిస్తూ, కొలుకు సంబంధించినంతవరకు తానేమీ సూచన చేయలేదని అయితే ఆ విలేకరి తప్పు అభిప్రాయాన్ని ఎలా పొందాడో అర్థంకాకుండా వున్నదని ప్రధాని పునరుద్ఘాటించారు.

ఇండియన్ మ్యాపులపై గుర్తిడిన ప్రాంతాలనుంచి చైనావారు వైదొలగాలని, చైనా మ్యాపులపై గుర్తుపెట్టిన ప్రాంతాలనుంచి ఇండియా వైదొలగుతుందని రెండు సంవత్సరాల క్రితం తాను చేసిన సూచన గురించే ఆయన ప్రస్తావించారు. ఈ సూచనగురించి చర్చలు జరిగే వరకు అక్సాయ్ చిన్ రోడ్‌ను పౌరుల రాకపోకలకు చైనా ఉపయోగించుకొన వచ్చునని మాత్రం ఇండియా తెలియజేసినదని ఆయన చెప్పారు. కాని చైనావారు దీనిని తిరస్కరించారని, అప్పటినుంచి ఆ రోడ్డు సమస్య ఉత్పన్న మవలేదని ఆయన అన్నారు.

పశ్చిమ ఇరియన్ తీరంలో జకర్తా కవ్వింపు చర్యలు

నెదర్లాండ్సు రేడియో ఆరోపణ

ది హేగ్, మార్చి 26—పశ్చిమ ఇరియన్ తీర ప్రాంతాలలో ఇండొనీసియన్‌లు అనేక కవ్వింపు చర్యలు జరిపినట్టు నెదర్లాండ్సు రేడియో నే డిక్కడ ప్రకటించింది.

పశ్చిమ ఇరియన్‌కు పశ్చిమంగా ఒక దీవివద్ద లంగరువేసి వున్న నెదర్లాండ్సు నౌకపై ఇండొనీసియా యుద్ధ విమానం కాల్పులు సాగించడం వీటిలో ప్రధానమైనదని ఆ రేడియో తెలియజేసింది.

ఫాక్ ఫాక్ ప్రాంతంలో ఇండొనీసియన్‌లను దింపడానికి ప్రయత్నించిన ఇండొనీసియా నౌకను నెదర్లాండ్సు విమానం అటకాయించిందని కూడా ఆరోపించారు.

పశ్చిమ ఇరియన్‌లోకి ఇండొనీసియన్‌లు అక్రమంగా ప్రవేశించడానికి అనేకసార్లు ప్రయత్నించినట్టు పాప్యువాన్ తెగవారు తెలియజేశారని ఆ నెదర్లాండ్సు రేడియో వివరించింది.

శ్రీ టి. జి. నారాయణన్ మృతి

జెనీవా, మార్చి 26— జెనీవా నిరాయుధీకరణ మహాసభలో సమితి ఉప ప్రతినిధి శ్రీ టి. జి. నారాయణన్ హృద్రోగంవలన నిన్న రాత్రి ఇక్కడ మరణించారని సమితి అధికారులు నే డిక్కడి తెలియజేశారు.

కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా వ్యవస్థ

పరిశీలనా సంఘం నివేదిక నెలాఖరుకు అందగలదట

న్యూఢిల్లీ, మార్చి 26—కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనా వ్యవస్థ విషయమై పరిశీలనకు నియమించిన సంఘం తన నివేదికను ఈ నెలాఖరు నాటికి ప్రభుత్వానికి అందజేస్తుందని హోం వ్యవహారాల శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు లోకసభలో చెప్పారు. ఈ సంఘానికి కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ అధ్యక్షులు.

కేంద్ర పాలిత ప్రాంతాలకు బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై ఏదైనా తుది నిర్ణయం జరిగినదా అని సభ్యులు అడిగినదానికి శ్రీ దాతార్ పై సమాధానమిచ్చారు.

శ్రీ దాతార్ మాట్లాడుతూ కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనా వ్యవస్థ స్థాపన విషయంలో ఉత్పన్నమయ్యే న్యాయ, ఆర్థిక, తదితర సమస్యలను పరిశీలించడానికే శ్రీ సేన్ నాయకత్వాన సంఘం నియమించబడినదని చెప్పారు.

తక్కువ వెలగల కారు నిర్మాణం

ఫలితాలు తెలియలేదని శ్రీ కృష్ణమీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 26 —హిందూస్తాన్ విమాన కర్మాగారంలో తక్కువ వెలగల కారు నిర్మాణం ఇంకా కొనసాగుతునే ఉన్నదని, అందుచేత నిర్మాణ ఫలితాలను గురించి ఇప్పుడే చెప్పడం కష్టసాధ్యమని, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నే డిక్కడ జరిగిన లోకసభ సమావేశ లో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

పోర్చుగీస్ వలసలలోని భారతీయుల సమస్య

వారి మార్పిడికి ఇండియా అంగీకరించబోదని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26—

మొజాంబిక్, అంగోలాలోని భారతీయులను పంపించి వేయాలన్న పోర్చుగల్ ప్రతిపాదనకు ఇండియా అంగీకరించదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు.

గోవాలో ప్రస్తుతం ఖైదీలుగా ఉన్న పోర్చుగీసు పౌరుల మార్పిడి సమస్యకు, పోర్చుగీసు వలసలలోని భారతీయుల సమస్యకు అసలు పోలికే లేదని ఆయన అన్నారు.

పోర్చుగీసు వలసలలోని ఏ భారతీయుడైనా ఇండియాకు రాదలచుకుంటే రావచ్చునుగాని వారి మార్పిడి విషయమై భారత ప్రభుత్వం పోర్చుగల్‌తో ఎట్టి ఒప్పందం చేసుకొనదని ఆయన చెప్పారు.

అంతకుముందు ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ మాట్లాడుతూ గోవాలో నిర్బంధంలో ఉన్న 4253 మంది పోర్చుగీసుల సంరక్షణకు ఇంతవరకు 22 లక్షల రూపాయలు ఖర్చయినవని చెప్పారు.

పోర్చుగల్, గోవాలోని పోర్చుగీసు ఖైదీల మార్పిడిని, అంగోలా మొజాంబిక్‌లలోని భారతీయుల మార్పిడితో ముడివేసినదని ప్రధాని నెహ్రూ అన్నారు.

అయితే ఈ రెండు విషయాలు పరస్పర విరుద్ధమైనవని ఆయన అన్నారు. ఇండియాలోని పోర్చుగీసు ఖైదీలను తీసుకొని వెళ్ళవలసిన బాధ్యత పోర్చుగల్‌దేనని ఆయన చెప్పారు.

పోర్చుగీసు వలసలలోని భారతీయుల మార్పిడికి భారతప్రభుత్వం ఏవైనా చర్యలను తీసుకొన బోతున్నదా ? అని అడుగగా, అటువంటి ప్రతిపాదన ఏమీ లేదని, అక్కడి భారతీయులు ఇక్కడికి తిరిగి రావాలని తామనుకొనడం లేదని ఒకతేళ రాదలచుకుంటే వారు రావచ్చునని ప్రధాని చెప్పారు.

పోర్చుగల్ గోవాలోని తన ఖైదీలను తీసుకొని వెళ్ళిపోయిన పక్షంలో వారిని గోవా బయట, ఇతర ప్రాంతాలలో వున్న ఖైదీలను పంపించి వేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన అన్నారు.

పోర్చుగీసు ఖైదీల నిర్వహణకు అయిన ఖర్చు మొత్తాన్ని పోర్చుగల్ నుంచి తీసుకొంటారా అని అడుగగా అటువంటి ప్రతిపాదన ఇంతవరకూ ఏదీ లేదని ఆయన చెప్పారు.

లోకంతీరు

"మీ భర్త తలదిమ్మా జబ్బూ తగ్గాలంటే, మీరిలాగ పొద్దున, సాయంత్రం నోటికి బిరడా వేసుకోవాలి. ఆయన ఆఫీసులో వున్నప్పుడు తీసి వేయవచ్చు."



1962 మార్చి 27 మంగళవారం
శ్రీ ప్లవనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ షష్ఠి
షష్ఠి : రా॥ 10-16
అనూరాధ : ఉ॥ 6-18
వర్జ్యం: మ॥ 12-5 నుంచి 1-45 వరకు

1962 మార్చి 28 బుధవారం
శ్రీ ప్లవనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ సప్తమి
సప్తమి : రా॥ 10-7
జ్యేష్ఠ : ఉ॥ 7-6
వర్జ్యం : మ॥ 3-13 నుంచి 4-50వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

విధ్వంసక శక్తుల వికట తాండవం

అల్జీరియాలో ప్రతీపశక్తుల వికట తాండవం విచ్చలవిడిగా కొనసాగుతున్నది. వారొడబడని అక్రమం లేదు; వారు చేయని అకృత్యం లేదు. ఏమైనా సరే అక్కడి శాంతిని భగ్నంచేసి, అక్కడి ప్రజల రక్తంతో అల్జీరియాను ముంచెత్తి తమ పాదాక్రాంతం చేసుకొనవలెనని రహస్య సైనికసంస్థ ఘోరంగా ప్రవర్తిస్తున్నది.

ఏడేళ్ళకు పైగా ఎంత బలిదానానికో, ఎంతమంది ప్రాణత్యాగానికో, ఎంతమంది నిరాశ్రయతకో తలవొగ్గి తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాటం సాగించి, ఇన్నాళ్ళకు ఒక సమాధానం కుదుర్చుకున్న అల్జీరియా స్వతంత్ర వీరకిశోరాలు ఈ చాటుమాటు దెబ్బలతో విభ్రాంతులై పోతారా?

ప్రధాని నెహ్రూ ఈ మధ్యనే లోకసభలో అన్నట్టు ప్రపంచంలో ఏ జాతి గాని తన స్వాతంత్ర్యం కోసం ఇన్ని త్యాగాలు చెయ్యలేదు. అలాంటి అల్జీరియన్ ప్రజానీకం ఈ ఫాసిస్ట్ చర్యలతో గుండె లదరి వెనుకంజ వేస్తుందా? అదెన్నటికి జరిగే పని కాదు.

కాని, ఈ విద్రోహక చర్యల నిలా కొనసాగనివ్వడం, ఎన్నడు కని విని యెరుగని రీతిగా సర్వస్వం ఒడ్డి పోరాడిన వీరప్రజను మరింతగా త్యాగాలకు అగ్గం చేయడం దారుణం.

సభ్యప్రపంచం ఈ విషయంలో తమ కేమాత్రం పట్టనట్టు సాక్షిమాత్రంగా ఈ కిరాతక చర్యలను చూస్తుండిపోవడం మానవతకే కళంకమాపాదింపగలదు.

ప్రెసిడెంట్ డీగోల్ నిష్ఠురంగా, కఠోరంగా ఈ విధ్వంసకులను తుడిచిపెట్టవలసిందని ఆజ్ఞాపించి, ఫ్రెంచి హైకమిషనర్ క్రిశ్చియన్ ఫాచెట్‌ను అల్జీరియాకు పంపించినా డన్న వార్త కొంత వూరట కల్పిస్తున్నది.

అయితే అదేదో గబగబా జరిగిపోవాలి. వెనువెంటనే ఏమైనా సరే ఈ రాక్షస చర్యలకు స్వస్తిచెప్పి, ఈ అసురశక్తుల ఆటకట్టించాలి ఈ రహస్య సైనికసంస్థను రూప నామ క్రియావిహీనం చేసివెయ్యాలి.

అత్యాలస్యం కాకముందే ఆ పని జరుగుతుందని, అందుకు జనరల్ డీగోల్ ఆనవెట్టెనని ఆయన ప్రతినిధి లూయీ పెర్రినోర్ కూడా తమ పార్టీ కాంగ్రెస్‌లో అన్నాడు.

అదెప్పుడు, ఎంతగా, ఎలా నిర్వర్తింప బడుతున్నదన్నదే నేటి సమస్య కేవలం పూర్వం వలె చిన్నచిన్న సైనికచర్యలతో చేస్తున్నామంటే చేస్తున్నామని అనిపించడం ఇక ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఎన్నాళ్ళిలా ఈ క్రూర చర్యలకు అల్జీరియా జనసంతతిని బలిపెట్టడం?

ఈ సమయంలో అంతా ఫ్రెంచి ప్రభుత్వందే బాధ్యత అయినా సమితికి, మిగత సభ్య రాజ్యాలకు అసలు బాధ్యత లేకపోలేదు. ఈ అనాహూతాల కొక అంతం కన్పించడం లేదు. అదెంత త్వరగా సాధ్యమో, అందు కెట్టి చర్య లవసరమో ఫ్రెంచి ప్రభుత్వం, దాని సేనలు నిర్ణయించుకున్నా వారిపై నైతికంగానే అయినా ప్రపంచ ప్రజాభిప్రాయం ఒత్తిడి తెచ్చి గబగబా పని జరిగేటట్టు చూడవలసి వున్నది.

జనరల్ డీగోల్ నేడు (సోమవారం) రేడియోద్వారా దేశప్రజ కొక విజ్ఞప్తి చేయనున్నాడు. ఆ వినతి నెంత వరకు పాటించనున్నా రన్నది, ఫ్రెంచి సేనావారం ఎంత కఠినంగా, కర్కశంగా ఈ విద్రోహుల నణచివేయగల రన్నది త్వరలోనే తేలిపోగలదు.

ఏమైనా ఈ రాక్షసత నిలా పెంచడం ఏమాత్రం ప్రపంచ శాంతికి దోహదకరం కాదు. అల్జీరియాలో శాంతి ఏర్పడిందని వినడం కోసం అనుక్షణం లోకం లోకమే నిరీక్షిస్తున్నది. ఆ నిరీక్ష ఫలవంతం కావాలి.

విజయవాడ రోటరీ క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, మార్చి 26— స్థానిక రోటరీ క్లబ్ శ్రీ చింతా సర్వారావు అధ్యక్షతన ఈ నెల 22 వ తేదీన సమావేశమై 1962-63 వ సంవత్సరానికి ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకొన్నది.

అధ్యక్షులు: డాక్టర్ కె. శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ వి. జి. షాన్‌బాగ్, గౌరవ కార్యదర్శి: శ్రీ కె. వి. గోపాలరావు, సహాయ కార్యదర్శి: శ్రీ వి. రామకృష్ణగార్లు.

డైరెక్టర్లు: శ్రీ చింతా సర్వారావు, శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ దేశపాండే, శ్రీ వి. వి. సుబ్బారావుగార్లు.

కోశాధికారి: శ్రీ కె. సూర్యనారాయణ, ఆరమ్స్ సార్జంట్: శ్రీ వి. వీరయగార్లు.

పడవ ప్రమాదంలో జాలరి మృతి

విశాఖపట్నంవద్ద దుస్సంఘటన

విశాఖపట్నం, మార్చి 26—విశాఖపట్నం రేవుకు సమీపంలో, గత శుక్రవారం ఒక చిన్నాటు పడవ, పెట్రోలుతో నిండివున్న ఒక ఓడ ప్రొపెల్లరును ఢీకొనడం వల్ల ఆ పడవలోని ఒక జాలరి మరణించాడని, మరొక జాలరి కనపడడం లేదని తెలుస్తున్నది.

నౌకా వాణిజ్యశాఖ ఈ ప్రమాదంపై నిన్న ప్రాథమిక విచారణ జరిపింది.

విజయవాడలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం

విజయవాడ, మార్చి 26— విజయవాడ దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి నేటి సాయంత్రం ఆంధ్ర రత్న భవనంలో ప్రారంభోత్సవం జరిగింది.

ఈ సభకు శ్రీ మరుపిళ్ళ చిట్టి అధ్యక్షత వహించారు.

శ్రీ పచ్చిపులుసు సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు వేమూల కూర్మయ్య, అప్పికట్ల జోసెఫ్, అన్నవరపు సుబ్బారావుగుప్త, గుడివాడ పేర్రాజు గారలు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి. వి. ఎస్. దేవపతిరావును గెలిపించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ టి. వి. ఎస్. దేవపతిరావు కూడా ప్రసంగించారు.

తరువాత అరండేలు పేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ చిట్టి అధ్యక్షత వహించారు.

ఇంద్రాసు రాష్ట్రంలోవలె మైసూరు రాష్ట్రంలోకూడా ఎయిడెడ్ స్కూల్సు తదితర స్థానిక సంస్థల పాఠశాలలలోని ఉపాధ్యాయులకు వర్తించే త్రివిధ లాభదాయకమైన పథకాన్ని ప్రవేశపెడతారని బెంగుళూరు వార్త.

తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరా

కార్యక్రమాల అమలుకు 25 లక్షల మంజూరు

హైదరాబాద్, మార్చి 26— తెలంగాణలోని వివిధ జిల్లాలలో నిద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరిపే నిమిత్తం రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మొత్తం 25,80,120 రూపాయలను మంజూరు చేసిందని తెలియవచ్చింది.

ఆదిలాబాద్ జిల్లా, ఖానాపూరు తాలూకాలోని ఖానాపూరు మరి ఐదుగ్రామాలలో ఐదు పారిశ్రామిక సంస్థలకు, 68 వ్యవసాయక సంస్థలకు, 304 గృహాలకు, 92 వీధి దీపాలకు, విద్యుచ్ఛక్తిని సరపరాచేసే నిమిత్తం రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ మొత్తం 2,94,220 రూపాయిలు మంజూరు చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి తాలూకాలోని, పదకాల్, తల్‌కొండపల్లి, చుక్కపూర్ గ్రామాలలో ఏడుపారిశ్రామిక సంస్థలకు, 130 వ్యవసాయక సంస్థలకు, 23 గృహాలకు, 70 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరపరా నిమిత్తం 5, 16, 100 రూపాయిలు మంజూరు చేశారు.

మహబూబ్‌నగర్ తాలూకాలోని, కోడంగల్, గంగాపూరు గ్రామాలలో నాలుగు పారిశ్రామిక సంస్థలకు, 56 వ్యవసాయక సంస్థలకు, 204 గృహాలకు, 43 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరపరాకై మొత్తం 2,69 400 రూపాయలు మంజూరు చేయబడింది.

వరంగల్ తాలూకాలోని వెంకటాద్రిపేట, రాయగూడెం, తతికయాల్ గ్రామాలలో ఐదు పారిశ్రామిక సంస్థలకు, 69 వ్యావసాయక సంస్థలకు, 120 ఇండ్లకు, 13 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సప్లయి నిమిత్తం మొత్తం 2,76,440 రూపాయలు మంజూరు చేయబడింది.

కరీంనగర్ తాలూకాలోని సీతారామపూరు రేకుర్తి గ్రామాలలో 14 వ్యావసాయక కేంద్రాలలో విద్యుచ్ఛక్తిసరఫరాను విస్తృతం చేసే పథకాల నిమిత్తం, మొత్తం 31,450 రూపాయలు మంజూరు చేయబడింది.

నిజామాబాద్ జిల్లా,ఎల్లారెడ్డి తాలూకాలో, నాగరెడ్డిపేట గ్రామంలో ఒక పారిశ్రామిక సంస్థకు, ఒక వ్యావసాయక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం 13,430 రూపాయలను మంజూరు చేశారు.

హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడ, ఇర్రం మంజిల్ ప్రాంతాలలో 19 ప్రదేశాలలో విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం 11 వేల 10 రూపాయలు మంజూరు చేశారు

మెదక్ జిల్లా, సిద్దిపేట తాలూకాలోని దుబక్ మరి తొమ్మిది గ్రామాలలో 15 పారిశ్రామిక సంస్థలకు, 336 వ్యావసాయక సంస్థలకు 980 గృహాలకు, 212 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సప్లయి నిమిత్తం మొత్తం 11,69,900 రూపాయలు మంజూరు చేశారు.

ఇండియా పత్తి అవసరాలు

సానుభూతితో పరిశీలిస్తామని శ్రీ గాల్‌బ్రేత్ ప్రకటన

అహమ్మదాబాద్, మార్చి 25—ఇండియాలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్ నేడిక్కడ మాట్లాడుతూ వచ్చేవారంలో తాను వాషింగ్టన్ వెళ్ళినపుడు ఇండియా పత్తి అవసరాల గురించి తాను అధికార్లతో చర్చిస్తానని తెలిపారు.

పంట దెబ్బ తినడంవల్ల ఇండియా ఎదుర్కొంటున్న చిక్కులను తాము సానుభూతితో పరిశీలించగలమని, వచ్చేవారంలో కొంతవరకు జరగవచ్చునని శ్రీ గాల్‌బ్రేత్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

మైసూరు మంత్రివర్గ విస్తరణ సమస్య

ప్రధాని నెహ్రూతో ఢిల్లీలో శ్రీ కంఠి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని మైసూరు మంత్రివర్గం విస్తరణ సమస్య గురించి చర్చలు జరిపారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో మాట్లాడిన తర్వాత శ్రీ కంఠి ప్రధాని నెహ్రూతో రేపు చర్చలు జరుపుతారు.

మైసూరు మంత్రివర్గంలో చేరిన మాజీ కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప అంతకు ముందు ప్రధాని నెహ్రూతో మాట్లాడారు.

శ్రీ కృష్ణమీనన్‌తో దలైలామా భేటి

న్యూఢిల్లీ, మార్చి 26— దలైలామా నేడిక్కడ, రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయంలో రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను కలుసుకుని ఒక అరగంట సేపు సంభాషించారని తెలియవచ్చింది.

"ద్రవిడనాడు ఎన్నటికీ సాధ్యంకాదు"

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ హెచ్చరిక

మద్రాసు, మార్చి 25—మద్రాసుముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ మాట్లాడుతూ, ద్రవిడ మున్నేత్ర కజగం నాయకులు ద్రవిడనాడు సాధించగల మనుకోవడం కేవలం పగటికలలు మాత్రమేనని చెప్పారు.

తమిళనాడునుంచి అసెంబ్లీకి, లోకసభకు కొత్తగా ఎన్నికైన కాంగ్రెసు సభ్యులను సన్మానించడానికి మద్రాసు జిల్లా కాంగ్రెసు కమిటీవారు ఏర్పాటుచేసిన బహిరంగసభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ ద్రవిడనాడు ఎన్నటికీ సాధ్యంకాదని ఉద్ఘాటించారు.

ముస్లిలీగ్, స్వతంత్రపార్టీల మద్దతును పొందుతున్నందుకు ద్రవిడ మున్నేత్రకజగం నాయకులు సంతసించవచ్చునని, తమ సిద్ధాంతాన్ని తమిళనాడు ప్రజలు బలపరుస్తున్నారని భావించడం పొరపాటు అవుతుందని శ్రీ కామరాజ్ హెచ్చరించారు.

జనరల్ ఎన్నికలలో డి. ఎం. కె. కు హెచ్చుగా వోట్లు

తమిళనాడు కాంగ్రెసు ఆందోళన

మద్రాసు, మార్చి 25—ద్రవిడ మున్నేత్ర కజగంకు 1957 ఎన్నికలలో కంటె ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎక్కువవోట్లు పడడంపట ఆందోళన వ్యక్తపరుస్తూ తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గం నేడు తీర్మానించింది.

దేశవిభజనను కోరే ఒక పార్టీకి మొన్న జరిగిన ఎన్నికలలో హెచ్చువోటు రావడం తీవ్రంగా పరిశీలించవలసిన విషయమని కూడా ఆ తీర్మానం వివరించింది.

ఎన్నికల ఫలితాల సమీక్ష జరపడానికి తగు చర్యలను తీసికోవలసిందిగా తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ అళగేశన్‌ను కోరారు

వైమానిక దళ వార్షికోత్సవాలు

హైదరాబాద్‌లో ఏప్రిల్ ఒకటవ తేదీన ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 26—వైమానిక దళ వార్షికోత్సవాలు స్థానిక విమానాశ్రయంలో వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీన జరుగుతాయి.

ఈ వార్షికోత్సవాల సందర్భంలో స్థానిక వైమానిక దళాధికారులు హకీంపేటలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నారు.

ఏప్రిల్ ఒకటవ తేదీన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ హైదరాబాద్‌లో ఉండగలరని భావిస్తున్నారు. ఆయన ఇక్కడ ఉన్న పక్షంలో వైమానిక దళ వందనాన్ని స్వీకరించగలరని తెలియ వచ్చింది.

వైమానికదళం వారి కవాతు, విమాన విన్యాసాలు ఏర్పాటు ఏర్పాటు చేయబడుతున్నాయి

ఈ వార్షికోత్సవం రోజున హకీంపేటలోని విమాన స్థావరాన్ని ప్రజలు తిలకించడానికి ఉచిత ప్రవేశం ఏర్పాటు చేశారు.

భారతీయ వైమానిక దళవార్షికోత్సవాలు

ఏప్రిల్ ఒకటవ తేదీన ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 26—భారతీయ వైమానిక దళం 29 వ వార్షికోత్సవాలు దేశమంతటా వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీన జరుపబడతాయని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

ఈ వార్షికోత్సవాలు ఈ ఏడాది పెద్దఎత్తున జరపబడకపోయినప్పటికీ, వైమానికదళ వందనాలు. వివిధ క్రీడా కార్యక్రమాలు, విమాన విన్యాసాలు మొదలైనవి జరుపబడతాయని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు

హైదరాబాద్, మార్చి 26 — ఖమ్మం జిల్లా తల్లంపాడు పంచాయితీ సమితిలోని పొన్నేకల్లు గ్రామంలో, సమాజాభివృద్ధి శాఖవారిచే ఒక రేడియో నెట్టు నెలకొల్పబడింది.

ఈ రేడియో నెటుకు ఈ నెల 20 వ తేదీన జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

కోడుమూరు గ్రామసహాయక శిక్షణ శిబిరం

ఖమ్మంజిల్లాలోని కోడుమూరు గ్రామసహాయక శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఖమ్మం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రాయల వీరయ్య అధ్యక్షత వహించారు.

ఖమ్మం సమితిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని తెలియ వచ్చింది.

సందుజుపల్లిలో పాఠశాల భవనం

పాలన్ పంచాయితీ సమితిలోని సందుజుపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఒక పాఠశాల భవనానికి జిల్లా కలెక్టర్ ఈ నెల 20వ తేదీన ప్రారంభోత్సవం చేశారు

ఈ భవనాన్ని గ్రామస్థులు విరాళాలు సేకరించి స్వయంగా నిర్మించారని తెలియ వచ్చింది.

సింహళంలో పోలియో

రష్యానుంచి మందు సరఫరా

న్యూఢిల్లీ, మార్చి 26— సింహళం నిమిత్తం నిన్న మధ్యాహ్నం మాస్కోనుంచి ఇక్కడ వచ్చిన పోలియో మందును వెనువెంటనే భారతీయ విమానంలో కొలంబోకు పంపించారు. సింహళంలోని కొన్ని ప్రాంతాలలో పోలియో అధికంగా ప్రబలి యుండడం వల్ల పోలియో మందును ఇంత త్వరితంగా పంపవలసి వచ్చినదట.

వెల్లూరు వద్ద రైతులకు, కార్మికులకు సంఘర్షణ

17 మందికి గాయాలు: పోలీసులచే దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, మార్చి 26—

ఇక్కడకు నాలుగుమైళ్ళ దూరంలో వున్న పొట్టిపాలెం గ్రామంలో నిన్న సాయంకాలం రైతులకు, కార్మికులకు మధ్య జరిగిన సంఘర్షణలో 17 మంది గాయపడ్డారు.

గాయపడినవారిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మొన్నటి జనరల్ ఎన్నికలనుంచి రెండు పక్షాలలో కలతలు దాగా పెచ్చుపెరిగి నిన్నటి సంఘర్షణకు దారితీసినదని, ఇరుపక్షాలవారు గొడ్డళ్ళను, కత్తులనుకూడా ఉపయోగించారని తెలియవచ్చింది.

పొట్టిపాలెంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి రిజర్వు పోలీసు దళ మొక్కటి గత రాత్రి అక్కడకు వెళ్ళింది. రూరల్ పోలీస్ ఇనస్పెక్టర్ శ్రీ ఆర్. జె. బుల్లారెడ్డి, సబ్ - ఇనస్పెక్టర్ శ్రీ ఎన్. శ్రీరాం కేసును దర్యాప్తు చేస్తున్నారు.

జీపు డీకొనగా దంపతుల మరణం

చేతిబిడ్డ బ్రతికిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, మార్చి 26—మంగళూరు-రామనగరం రోడ్డులో సమీప గ్రామవాసులైన దంపతులు తమ చేతిబిడ్డతో సహా ఒక నృత్యప్రదర్శనం చూడడానికని కాలినడకన వెడుతుండగా అంబిగయ, అతని భార్యలను ఒక జీపు డీకొనగా భర్త అక్కడే మరణించాడు. గర్భవతి అయిన అతని భార్య తీవ్రమైన గాయాలు తగిలి సమీప ఆసుపత్రిలో గర్భస్రావం అయి మరణించింది.

భర్తచేతిలోవున్న పసిబిడ్డ మాత్రం జీపు గుద్దుకొన్న సమయంలో దూరంగా పడడం వలన బ్రతికిందని తెలుస్తున్నది. పోలీసులు జీపు డ్రైవర్‌ను పట్టుకొన్నారు.

తాత్కాలిక బడ్జెట్

(1 వ పేజీ తరువాయి)

"జిల్లా పరిషత్తులలో, పంచాయితీ సమితులలో రాజకీయ పక్షులు కరడు కట్టుకొని పోయాయి. వాటిలో కలెక్టర్లను ఇరికించడం తగదు.

"పరిపాలన యంత్రాంగంపై శాసన సభ్యుల పలుకుబడి ఏ మాత్రం వుండకూడదు.

"పరిపాలన యంత్రాంగంలో నిజాయితీ, నిష్పాక్షికత ఏర్పడక పోతే, సమాజం నాశనమౌతుంది.

"అసెంబ్లీ సమావేశాలు జరుగుతూ వున్నప్పుడైనా శాసన సభ్యులకు అదనపు సౌకర్యాలు కల్పించాలి."

శ్రీ శ్రీకృష్ణ విమర్శ

అంతకుముందు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ బడెట్టులోని ప్రభుత్వ విధానాలు ప్రోత్సాహకరంగా లేవన్నారు.

ఎన్ జి. ఓ ల కనీసపు కోరికలను మన్నించాలన్నారు.

శ్రీ రాజగోపాలనాయుడు (స్వతంత్ర పార్టీ) ప్రణాళిక వ్యయం తగ్గించాలన్నారు.

శ్రీ కె. అప్పలనాయుడు (కాంగ్రెసు) గోస్తనీ నదిపై పద్మనాభం వద్ద ఆనకట్ట కట్టాలన్నారు.

శ్రీ భాలకృష్ణ (కాంగ్రెసు) సత్యవీడు తాలూకాలో పాడైపోయిన చెరువులకు మరమ్మతులు జరిపించాలన్నారు.

శ్రీ స్వర్ణ వేమయ్య (కమ్యూనిస్టు) ఈ బడ్జెట్టు సోషలిస్టు పంథాకు అనుగుణంగా లేదన్నారు. కొత్త పన్నులకు బదులు ప్రభుత్వం ఇప్పటి పన్నులను గట్టిగా వసూలు చేయాలన్నారు.

శ్రీ దంటు భాస్కరరావు (కాంగ్రెసు) కాకినాడ రేవును అభివృద్ధిపరచాలన్నారు.

కొత్త రైలు మార్గాల కోసం కృషి చేయాలన్నారు.

శ్రీ మునుస్వామి (కాంగ్రెసు) విజయవాడ-తిరుపతి బస్సులలో చార్జీలు హెచ్చుగా వున్నవన్నారు.

శ్రీహరి అప్పుడు రెడ్డి, శ్రీ మల్లికార్జున (కాంగ్రెసు), శ్రీ నరసింహారెడ్డి (స్వతంత్ర పార్టీ) శ్రీ ఏ. సుబ్బారావు (కాంగ్రెసు) గార్లు కూడా మాట్లాడారు.

శ్రీ మల్లికార్జున అర్ధరాత్రిగలలో హైస్కూలు ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ సంగం నాయుడు బాలకొండ తాలూకాలోని కాల్వలను బాగుచేయాలన్నారు.

శ్రీ పరశురామన్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, ఆదాయాన్నిబట్టి పన్నులు వేస్తే సామాన్య ప్రజానీకంపై భారం తగ్గుతుందన్నారు. జమీందారులకు చెల్లించే నష్ట పరిహారాన్ని ఆపుజేయాలన్నారు.

శ్రీ పి. లక్ష్మీకాంతారావు (కాంగ్రెసు) విశాఖపట్నం జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

శ్రీ ఎస్. జగన్నాథం (స్వతంత్రపార్టీ) దూబరా ఖర్చును అదుపులోపెట్టి, పన్నుల భారం తగ్గించాలన్నారు.

అగ్నిమాపక భీమా పథకం

శ్రీ టి. వి. రాఘవులు (కాంగ్రెసు) అగ్ని ప్రమాదాలనుంచి ప్రజలను కాపాడడానికి అగ్నిమాపక భీమా పథకాన్ని అమలు జరపాలని సూచించారు.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) వెనుకబడిన జాతులవారికి ఇళ్ళస్థలాలు ఇచ్చే విషయంలో తీవ్రంగా కృషిచేయాలన్నారు.

శ్రీ దర్శనిక్షం (కమ్యూనిస్టు) తెలంగాణలో మద్యనిషేధాన్ని అమలుజరిపితే పరిస్థితులు అధ్వాన్నంగా తయారౌతాయని హెచ్చరించారు.

ఇప్పటికే ఆంధ్ర ప్రాంతంలో 35 లక్షల మంది గీత కార్మికులు నిరుద్యోగులయ్యారన్నారు.

శ్రీ ఎం. వెంకటరావు (కాంగ్రెసు) శ్రీరంగాపురం కాల్వను వెడల్పు చేయాలన్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్య ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ వి. రామారావు (కాంగ్రెసు) ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేకమైన బడ్జెట్టు కావాలన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య (కమ్యూనిస్టు) విలాస వస్తువులపై పన్నులు వేయాలన్నారు.

శ్రీ పి. సిద్దయ్య, శ్రీ ఎస్. అప్పలనాయుడు గార్లు కూడా మాట్లాడారు.

తాత్కాలికపు బడ్జెట్టుపై నేటి నుంచి మూడు రోజులపాటు చర్చ జరుగుతుంది. 28 వ తేదీన వోటింగ్. 29 వ తేదీన సప్లిమెంట్ డిమాండులపై చర్చ జరుగుతుంది. 30వ తేదీన అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ పదవి

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ డూబే నిర్ణయం

భోపాల్, మార్చి 26— మధ్యప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి తిరిగి జరుగుతున్న ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కిషంజీలాల్ దూబేను నిలబెట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నిర్ణయించినట్టు పార్టీ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

స్పీకర్ పదవికి ఎన్నిక మార్చి 27 వ తేదీన జరుగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ దూబే పేరును ముఖ్యమంత్రి శ్రీ మాండ్లాయ్ ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

కాంగ్రెస్ పార్టీలో కొత్తగా అయిదు గురు స్వతంత్రులు చేరారని మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీలో పెరిగినదని పార్టీ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రంలో కార్మికవర్గ పరిస్థితి

ఈ ఏడాదిలో రెండు సమ్మెలు మాత్రమే జరిగినవని వార్త

హైదరాబాద్ మార్చి 26—ఈ ఏడాది జనవరిలో రాష్ట్రంలో రెండు సమ్మెలు జరిగాయి. ఈ రెండు సమ్మెలలోను 302 మంది కార్మికులు పాల్గొన్నారు. ఇందువలన 1402 రోజులు పని నష్టపడింది.

వివిధ పారిశ్రామిక సంస్థలలో మొత్తం ఎనిమిది ప్రమాదాలు సంభవించాయి.

జౌళిపరిశ్రమలో ఈ ఏడాది 9.66 శాతం కార్మికులు పనిలోకి హాజరు కాలేదు. సిగరెట్ పరిశ్రమలో 21.7 శాతం కార్మికులు పనులలోకి రాలేదు. ఇంజనీరింగు పరిశ్రమలో 11.61 శాతం కార్మికులు పనులకు హాజరు కాలేదు. సిమెంటు పరిశ్రమలో 11.4 శాతం కార్మికులు హాజరు కాలేదు.

గుంటూరులో గత జనవరి 12 వ తేదీన ఒక ముద్రణాలయానికి నష్టంవచ్చిన కారణంగా మూసివేయబడింది. అందులో పని చేసిన కార్మికులకు మొత్తం 12,792 రూపాయలను నష్టపరిహారం క్రింద చెల్లించారు.

తెనాలిలోని ఒక ముద్రణాలయంలో 25 మంది కార్మికులను పనులనుంచి తొలగించారు. వారిని తొలగించినందుకు ప్రెస్ యజమాని నష్టపరిహారం క్రింద మొత్తం, 38,017 రూపాయలను చెల్లించారు.

భారతీయ పరిశ్రమలలో విదేశీ పెట్టుబడులు

ప్రభుత్వంలో అంతర్జాతీయ సంస్థ సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 26 — భారతీయ ప్రైవేటు పారిశ్రామిక రంగంలో విదేశీయులు పెట్టుబడిపెట్టే నిమిత్తం రూపొందించిన విధానాన్ని సంక్షిప్తీకరించేసే విషయమై అంతరాతీయ ఆర్థిక సంస్థ భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నదని సంస్థ అధ్యక్షుడు శ్రీ మార్టిన్ రోజన్ నిన్న ఇక్కడ చెప్పారు.

భారతీయ వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య సమావేశంలో శ్రీ రోజన్ మాటాడుతూ పెట్టుబడులుపెట్టే విషయమై భారత ప్రభుత్వంలో ఒక ఒప్పందానికివచ్చిన తర్వాత అంతర్జాతీయ వాణిజ్య సంస్థ ఇండియాలోని, విదేశాలలోని పెట్టుబడిదారులతో ప్రత్యక్షంగా సంప్రదింపులు జరపగలదని చెప్పారు,

భారతీయ పరిశ్రమలలో విదేశీయులు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి అంతర్జాతీయ వాణిజ్య సంస్థ తమ శాయశక్తులా కృషి చేస్తుందని ఆయన అన్నారు.

గత పదేళ్ళలో ఇండియా సాధించిన అభివృద్ధిని అభినందిస్తూ, ఇండియా ఆర్థికాభివృద్ధికి ప్రైవేటురంగం విశేష కృషి చేసినదని ప్రస్తుతించారు.

రాష్ట్రాలలో మంత్రివర్గాలు

శ్రీ రాజాజీ విమర్శ

మద్రాసు, మార్చి 26— కొన్ని రాష్ట్రాలలో 30, 40 మంది సభ్యులతో మంత్రివర్గాలు ఏర్పడడం అద్భుత విషయమని, ప్రధాని నెహ్రూ అంతటివాడే వాటినిగురించి భయపడి వుంటారని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి నిన్న ఇక్కడ అన్నారు.

రాయపేటలో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ రాజాజీ ప్రసంగిస్తూ, స్వతంత్ర పార్టీ హ్యూమన్‌పార్టీయని, రాజపుటానా వంటి ప్రాంతాలలో హ్యూమన్‌పార్టీ వ్యవస్థ ఇంకా ఉండడంవల్ల అక్కడ ఆ పార్టీ విజయం సాధించినదని ప్రధాని నెహ్రూ చేసిన ఆరోపణలను ఖండించారు.

ఆ ప్రాంతాలలో మాజీ పాలకులున్నూ పలుకుబడి కాంగ్రెస్ ముఖ్య మంత్రులను లేదన్న విషయం స్వతంత్రపార

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం

నామినేటు చేసే అధికారం నాయకునికి ఇస్తూ పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం

అస్పృశ్యతా నివారణ ప్రచారానికి తిరిగి 50 వేలు మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 25—

అస్పృశ్యతా నివారణ ప్రచారానికి ప్రభుత్వం 50 వేలు మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం నేడిక్కడ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలోనే ఆయన ఈ ప్రకటన చేశారు.

పార్టీ కార్యవర్గాన్ని నాయకుడే నామినేటు చేయాలని ప్రతిపాదించిన తీర్మానాన్ని పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ లుకిలాపు లక్ష్మణదాసు ప్రతిపాదింపగా, శ్రీ జి. ఎస్. రాజు బలపరచారు.

నేటి సమావేశానికి 112 మంది సభ్యులు హాజరైనారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో నాయకుడు, కాక ముగ్గురు ఉప నాయకులు, ముగ్గురు కార్యదర్శులు, ఒక చీఫ్ విప్, మరి ముగ్గురు విప్పులు వుంటారు.

తీర్మానం తర్వాత సభ్యులు తమ నియోజకవర్గాలలోని కష్ట నిష్ఠురాలను గురించి, ప్రభుత్వంలోని లోపాన్ని గురించి నాయకుని దృష్టికి తీసుకువచ్చారు.

శ్రీమతి సుమిత్రాదేవి ప్రసంగిస్తూ హరిజన ప్రచారం సరిగా జరగడం లేదని, ఇందు నిమిత్తం కేటాయించిన సొమ్ము సక్రమంగా వినియోగం కావడం లేదని, ఇలాంటి ప్రచారంపై దండగ పెట్టేకంటె ఆ సొమ్మును హరిజనుల ఆర్థికాభివృద్ధికి వినియోగించడం మంచిదని అన్నారు.

శ్రీ అరిగె రామస్వామి మాట్లాడుతూ హరిజనులకు అన్ని హక్కులున్నవన్నమాటే కాని, వారి పేరిట హరిజనేతరులే ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారని. కాంగ్రెస్ కార్యకర్తలు హరిజనులనేవే దేశనేవగా భావించినప్పుడే హరిజనాభివృద్ధి జరగగలదని చెప్పారు.

అంతట శ్రీ సంజీవరెడ్డి జోక్యం కల్పించుకుని, హరిజన ప్రచారంకోసం నేడే 50 వేలు మంజూరు చేశామని వెల్లడించారు.

ఈ సొమ్ము సక్రమంగా వినియోగపడుతున్నదో, లేదో నినే అనుమానం తనకు కూడా కలదని ఆయన అన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో హరిజన ప్రచారం ఎలా జరుగుతున్నదో ఆ జిల్లాలోని సభ్యులు శ్రీయుతులు పళ్ళంరాజుగారితోనో, పట్టాభి రామారావుగారితోనో సంప్రతించాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు(జగ్గయ్యపేట) విజయవాడలో బస్సు ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను వివరించాయి.

శ్రీయుతులు జి. గంగారెడ్డి, పి. ఆంతోని రెడ్డి ప్రసంగించిన అనంతరం శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త మాట్లాడుతూ అమ్మకం పన్ను వసూలులోని అవక తవకల వల్ల వ్యాపారస్తులు కాంగ్రెస్‌కు దూరమైపోతున్నారని అన్నారు. కొత్త పన్నులు వేసేముందు ప్రభుత్వం వ్యాపారస్తుల ప్రతినిధులను సంప్రతించాలని చెప్పారు.

శ్రీ వాసుదేవ నాయక్ మాట్లాడుతూ గృహనిర్మాణ సహకార సంఘాలకు కేటాయించిన అప్పులను పూర్తిగా ఇవ్వలేదని. మార్చి 31 వ తేదీలోగా వాటిని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ లుకిలాపు లక్ష్మణదాసు మాట్లాడుతూ ఎలాంటి పన్నులు వేయాలి? ఎవరిపై వేయాలి? అన్న విషయాలను పార్టీలో చర్చించాలని అన్నారు.

దీనిపై శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ కొన్ని విషయాలను పార్టీలో చర్చించడమే కాక, మంత్రుల దృష్టికికూడా తీసుకు రావాలని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"రాజ్యసభ ఎన్నికలు వస్తున్నవి కాబట్టి సభ్యులందరు హాజరై తప్పక ఓటు చేయాలి. మన బలానికి తగినట్టు నలుగురు అభ్యర్థులను నిలబెట్టాము. నాలుగేళ్ళుగా ఈ ఎన్నికలలో ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతున్నాడు.

"ఈసారి అలా జరగకూడదు. కాంగ్రెసుకువచ్చిన ఈ అప్రతిష్ఠను తొలగించాలి.

"సభ్యులందరు అసెంబ్లీ సమావేశాలకు హాజరై, చర్చలపట్ల శ్రద్ధ సత్తులు చూపాలి. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థులందరిని రాజ్యసభకు తప్పక గెలిపించాలి."

అలహాబాద్ పోలీసు స్టేషన్‌పై రాళ్ళవర్షం

పోలీసులతో సహా పన్నెండుమందికి గాయాలు

అలహాబాద్, మార్చి 25—ఇక్కడి కంటోన్‌మెంటు పోలీస్‌స్టేషన్‌వద్ద నిన్న రాత్రిజరిగిన సంఘర్షణలో కొంతమంది పోలీసులతోసహా సుమారు పన్నెండు మంది వ్యక్తులు గాయపడ్డారని నేడిక్కడ తెలియవచ్చింది.

పోలీసు స్టేషన్‌పై సుమారు మూడు వందలమంది ఒక గుంపుగావచ్చి, రాళ్ళు రువ్వగా, ఆ గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జిచేసిన సందర్భంలో పై సంఘటన సంభవించిందని పోలీసుశాఖ ద్వారా తెలుస్తున్నది.

పోలీసు స్టేషన్ పరిసరప్రాంతాలలో రాత్రి ఏడు గంటలుదాటి లౌడ్‌స్పీకర్లు వాడరాదని ఆజ్ఞలు విధించబడి ఉండగా, ఆ ప్రాంతంలోని ఒక ఇంటి యజమాని. ఈ ఉత్తర్వును ఉల్లంఘించాడని, అతనిని పోలీసులు స్వాధీనంలోకి తీసుకొని, పోలీసు స్టేషన్‌కు కొనిపోతుండగా కొంతమంది గుంపులుగాజేరి పోలీసు స్టేషన్‌వద్దచేరి రాళ్ళు రువ్వారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో పోలీసులు ఆరుగురిని అరెస్టుచేశారు.

చలనచిత్ర పరిశ్రమ స్థాయి పెంపుదల

సంఘాన్ని నియమించాలని లోకసభ అంచనాల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 25— చలనచిత్ర పరిశ్రమ స్థాయిని పెంపొందింపజేయడానికి వీలుగా చలనచిత్ర సమితి నొకదానిని ఏర్పాటు చేయాలని లోకసభ అంచనాల సంఘం నిన్న సిఫారసు చేసింది.

అంచనాల సంఘం చలనచిత్రాలపై తన నివేదికను నిన్న లోకసభకు సమర్పించింది. కళాత్మకంగా కాక లాభాలను గడించాలన్న దృష్టితో చలన చిత్రాల నిర్మాణం జరుగుతున్నదని, ఈ పద్ధతిని నివారించాలని సంఘం సూచించింది.

చిత్రాలు అవినీతిని ప్రబోధించేవి కాకుండా వినోదాన్ని, విజ్ఞానాన్ని కలిగించేవిగా వుండాలని అంచనాల సంఘం అభిప్రాయ పడింది.

సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ చలనచిత్ర పరిశ్రమల మధ్య మరింత సహకారం, సన్నిహితత్వం నెలకొనడానికి కేంద్ర చలనచిత్ర సంప్రదింపుల సంఘాన్ని నెలకొల్పాలని సంఘం సూచించింది

పిలిం సెన్సారు సంఘాధ్యక్షుడు ఉన్నత న్యాయాధికారి పదవికి సమానమైనవాడు వుండాలని సంఘం అభిప్రాయపడింది.

చలన చిత్రాలు పిల్లల మనస్సులపై ఏ ప్రభావాన్ని చూపుతాయో పరిశీలన జరపాలని సంఘం తెలియజేసింది.

వాణిజ్య సుంకాల పత్రాల నకళ్లు

సరఫరాచేసే పథకాన్ని పునః ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, మార్చి 25— వాణిజ్య పన్నుల చట్టాలు, నిబంధనలు, ప్రకటనల సవరణ పత్రాల నకళ్లను నిర్ణీత ధరలపై వర్తకులకు సరఫరాచేసే పథకాన్ని ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి తిరిగి కొనసాగించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ పథకంకింద వర్తకులు, వర్తక సంఘాలు అమ్మకం పన్ను ప్రాక్టీషనర్లు తదితర వ్యక్తులు 1962-63 సంవత్సరంలో రెవిన్యూ సెక్రటేరియట్‌లో రిజిష్టరు చేయించుకొనడానికి గాని, 1961-62 రిజిష్టరు చేయించుకొని 1962-63 సంవత్సరానికి పునరుద్ధరించుకొనడానికిగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవిన్యూశాఖ కార్యదర్శికి దరఖాస్తు పంపాలి. ఈ దరఖాస్తుతోపాటు చెల్లించవలసిన మొత్తానికి సంబంధించిన చలానాను జతచేసి పంపాలి. పై విధంగా రిజిస్టరు చేయించుకున్నవారికి ఈ క్రింది పత్రాలను ఇస్తారు.

ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించిన వాణిజ్య పన్నులకు సంబంధించిన స్టేట్‌బిల్స్, ఉత్తరువులు, చట్టాల కాపీలు, రాష్ట్ర వాణిజ్య సుంకాల శాసనాలు, కేంద్రం అమ్మకం పన్నుచట్టం వాటికి సంబంధించిన సవరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన నిబంధనల కాపీలు వాణిజ్య సుంకాల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన పత్రికా ప్రకటనలు.

ఈ పథకం 1962 ఏప్రిల్ నుంచి 1963 మార్చి 31 వ తేదీ వరకు అమలులో వుంటుంది. ఈ కాలంలో ప్రచురించిన బిల్లులు, చట్టాలు మొదలైన వాటి నిబంధనలు ప్రకటనలు, పత్రికా ప్రకటనలు మొదలైన వాటిని మాత్రమే అందచేస్తారు.

ఈ పత్రాలకై రిజిస్ట్రేషను చేయించుకొనడానికి 15 రూపాయలు చెల్లించాలి. ఈ ఫీజుచెల్లించిన వారికి ఒక కాపీ ఇస్తారు, అయిదులోపున అదనపు కాపీలు కావలసిన వారు, కాపీకి అయిదు రూపాయలు చెల్లించాలి.

వారణాసి విశ్వవిద్యాలయం

బర్మా నూరు పాలీత్రిపిటకాలను బహూకరించనున్నట్టు వార్త

వారణాసి, మార్చి 25—ఏప్రిల్ ఆరవ తేదీన జరగనున్న వారణాసేయ సంస్కృత విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాల సందర్భంలో బర్మా ప్రభుత్వం తరపున ఇండియాలోని బర్మారాయబారి డాక్టర్ కైన్ నూరు పాలీత్రిపిటక కళల ప్రతులను విశ్వవిద్యాలయానికి సమర్పించగలరని తెలియవచ్చింది.

విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వహిస్తారు.

పింబుల్డన్ విజేత ఫ్రేజర్‌పై ఆర్. కృష్ణన్ విజయం

విజయవాడ జింఖానా క్లబ్‌లో జరిగిన టెన్నిస్ పోటీలలో భారతీయుల ప్రతిభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 25—

ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో ప్రపంచ ఖ్యాతి గాంచిన ఆట గాళ్ళ మధ్య నేడు జరిగిన టెన్నిస్ పోటీలలో రామనాథన్ కృష్ణన్ ఘన విజయం సాధించారు.

సింగిల్స్‌లోను డబుల్స్‌లోను కృష్ణన్, పింబుల్డన్ విజేత నీల్ ఫ్రేజర్‌ను ఓడించారు

ఎండ తీవ్రంగా వున్నప్పటికీ దాదాపు మూడు వేల మంది ప్రజలు ఆసక్తితో ఈ పోటీలను తిలకించారు.

ఈ పోటీలలో రెండు సింగిల్స్, ఒక డబుల్స్ మ్యాచ్‌లు జరిగాయి

ఒక సింగిల్స్ మ్యాచ్‌లో రామనాథన్ కృష్ణన్, నీల్ ఫ్రేజర్‌ను 6-2, 6-3 సెట్ల తేడాతో ఓడించారు.

రెండవ సింగిల్స్ "మ్యాచ్" జూనియర్ ఫ్రేజర్, నరేష్‌కుమార్‌ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదటి సెట్‌లో జూనియర్ ఫ్రేజర్ నరేష్‌కుమార్‌ను 7-5 తేడాతో ఓడించగా, రెండవ సెట్‌లో జూనియర్ ఫ్రేజర్‌ను, నరేష్‌కుమార్ 6-4 తేడాతో ఓడించి సమ ఉజ్జీ అయ్యాడు.

డబుల్స్ మ్యాచ్‌లో కృష్ణన్, నరేష్‌కుమార్‌లు ఫ్రేజర్ సోదరులను 6-3 4-6 6-2 తేడాలో ఓడించి ఘన విజయం సాధించారు

ఈ పోటీలలో ఆటగాళ్ళు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించలేకపోయారు.

గత రాత్రి ప్రయాణం చేయడంవల్ల ఎండ తీవ్రతవల్ల వీరు తమ ప్రతిభను ప్రదర్శించలేక పోయారు. అయినప్పటికీ ఈ పోటీలు ఆకర్షణీయంగానే వున్నాయి.

కృష్ణన్, ఫ్రేజర్‌ల మధ్య జరిగిన సింగిల్స్ పోటీ రెండవ సెట్ ఎనిమిదవ ఆటలో మాత్రం కృష్ణన్ సర్వీస్ ఆట కోల్పోయాడు.

నరేష్ కుమార్-జూనియర్ ఫ్రేజర్‌ల మధ్య జరిగిన సింగిల్స్ పోటీలో ఇద్దరూ కూడా చాలాపొరపాట్లు చేశారు. "వీరు డబుల్ ఫాల్స్" కూడా చేశారు.

కృష్ణన్, నరేష్‌కుమార్-ఫ్రేజర్ బ్రదర్స్‌కు మధ్య జరిగిన డబుల్స్ పోటీ ప్రేక్షకులలో ఆసక్తి కలుగచేసింది.

చివరి సెట్‌లో కృష్ణన్ నరేష్‌కుమార్‌లు ఫ్రేజర్ బ్రదర్సును సునాయసంగా ఓడించారు.

పాఠ్య ప్రణాళిక, పాఠ్యపుస్తకాలలో అవసరమైన మార్పులు చేయడానికై రాష్ట్రంలో ఒక శాశ్వత సిలబస్ కమిటీని ఏర్పాటు చేయాలని కేరళ అసెంబ్లీలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు సూచించారు.

'ప్లానింగ్‌వల్ల అధికారుల నిరంకుశత్వం ప్రబలదు'

ఇండియావంటి దేశానికి ప్రణాళికలు అవసరమని ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ వివరణ

అహమ్మదాబాద్, మార్చి 25—

ఇండియావంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్లానింగ్‌వల్ల అధికారుల నిరంకుశత్వం పెరిగే ప్రమాదం లేదని అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఉద్ఘాటించారు.

ఇండియాలో ఇప్పటి వలె ప్లానింగ్ త్వరితగతిని అమలు జరిగితే అధికారుల నిరంకుశత్వం ప్రజలే ప్రమాదం వుందని కొన్ని వరాలు వెలడిస్తున్న భయాందోళనలపై ఆర్థిక శాస్త్రవేత్తగా మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రశ్నించగా ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ పై విధంగా సమాధాన మిచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నేడు అనేక విషయాలు అధికారుల నిరంకుశత్వానికి దారి తీస్తున్నవని అరోపించబడుతున్నది. ప్లానింగ్, పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం, వ్యవసాయోత్పత్తులకు కనీస ధరల నిర్ణయం, క్రెడిట్ యూనియన్‌లు మొదలైనవి అధికార నిరంకుశత్వానికి దారి తీస్తున్నవని కొన్ని వర్గాలు అరోపిస్తున్నవి. నిజానికి తమ కిష్టం కాని విషయాలను ఖండించడానికి, అవి అధికార నిరంకుశత్వానికి దారి తీస్తున్నవని విమర్శించడం కొంతమందికి పరిపాటి అయింది.

"ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వంపట్ల ప్రజలకు ప్రగాఢ విశ్వాసం వుండడం ప్రధానమని నేను భావిస్తాను."

దారిద్ర్యాన్ని నిర్మూలించి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి కృషి చేస్తున్న దేశంలో ప్లానింగ్ అవసరమని ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ ఉద్ఘాటించారు.

శ్రీ లాల్‌బహదూర్‌కు కారు ప్రమాదం

గాయాలు తగిలినట్టు వార్త

న్యూఢిల్లీ, మార్చి 25— కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి నిన్న రాత్రి ఇక్కడి మాట్లాడుతూ తనను రాజీనామా ఇవ్వవలసిందిగా ప్రత్యేక మధ్యవర్తి యాజినో అరంబురో కోరినట్టు వచ్చిన వార్తలను తిరస్కరించారు.

ప్రెసిడెంట్ అర్టురో, పెరోనిస్తా పార్టీ నాయకుల మధ్య తాను జరిపిన మధ్యవర్తిత్వం విఫలమయినదని, అందువల్ల శ్రీ అర్టురో రాజీనామా ఇవ్వడం మంచిదని తాను సిఫారసుచేశానని మాజీ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ అరంబురో ప్రకటించినట్టు వారు ఈ సమస్య నిజానిజాలను గురించి తెలుసుకొంటున్నారని అమెరికాలో మన రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బి. కె. నెహ్రూ హైదరాబాద్‌నుంచి విమానంలో నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు ఆయన ఇక్కడ రెండు రోజుల పాటు ఉంటారు.

"నేను రాజీనామా ఇచ్చే ప్రసక్తేలేదు"

అర్జెంటీనా ప్రెసిడెంట్ ప్రకటన

బ్యూనోస్‌ఐర్స్, మార్చి 25—అర్జెంటీనా ప్రెసిడెంట్ అర్టురో ఫ్రాండిజి నిన్న రాత్రి ఇక్కడి మాట్లాడుతూ తనను రాజీనామా ఇవ్వవలసిందిగా ప్రత్యేక మధ్యవర్తి యాజినో అరంబురో కోరినట్టు వచ్చిన వార్తలను తిరస్కరించారు.

ప్రెసిడెంట్ అర్టురో, పెరోనిస్తా పార్టీ నాయకుల మధ్య తాను జరిపిన మధ్యవర్తిత్వం విఫలమయినదని, అందువల్ల శ్రీ అర్టురో రాజీనామా ఇవ్వడం మంచిదని తాను సిఫారసుచేశానని మాజీ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ అరంబురో ప్రకటించినట్టు అంతకు రెండు గంటల క్రితమే వార్తలు వచ్చాయి. అయితే గత ఎన్నికలలో పెరోనిస్తా పార్టీ సాధించిన విజయాల ఫలితంగా ఉత్పన్నమయిన సంక్షోభాన్ని ఎలా పరిష్కరించాలన్న విషయంపై తగు సూచనలు చేయడానికి మాత్రమే అరంబురో తనను కలుసుకున్నదని. తన రాజీనామా ప్రసక్తే లేదని ప్రెసిడెంట్ అర్టురో చెప్పారు.

సిల్చార్ పోలీసు కాల్పులపై నివేదిక

ఏప్రిల్ 12 వ తేదీన ప్రభుత్వానికి సమర్పణ

సిల్చార్, మార్చి 25—గత ఏడాది మే 19 వ తేదీన ఇక్కడ జరిగిన పోలీసు కాల్పులను గురించి, అస్సాం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలజీ మెహ్రోత్రా దర్యాప్తు జరిపారు.

తాను దర్యాప్తు జరిపిన నివేదికను ప్రభుత్వానికి ఏప్రిల్ 12 వ తేదీన సమర్పించగలనని శ్రీ మెహ్రోత్రా నిన్న ఇక్కడ తెలియజేశారు.

సిల్చార్ రైల్వే స్టేషన్‌వద్ద గత ఏడాది మే 19 వ తేదీన జరిగిన పోలీసు కాల్పుల వలన వదకొండు మంది వ్యక్తులు మరణించారు. సుమారు వందమంది తీవ్రంగా గాయపడ్డారు.

ప్రభుత్వం నియమించిన ఒక వ్యక్తి దర్యాప్తు సంఘంలో వున్నవారు శ్రీ మెహ్రోత్రా.

ఈ దర్యాప్తు సంఘం సిల్చార్ రైల్వే స్టేషన్, బదర్‌పూర్ జంక్షన్, కరీంగంజ్, హైలాకండి మొదలైన ప్రదేశాలను సందర్శించింది.

పశ్చిమ పాకిస్తాన్ నిరాశితులు

సహాయార్థం, కేంద్రపునరావాస శాఖచే 270 వేల మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 25 — పశ్చిమ పాకిస్తాన్ నుంచి వెడలగొట్టబడి వచ్చిన నిర్వాసితుల సహాయార్థం, వివిధ సాంస్కృతిక, విద్యా సంస్థలకు, రెండు లక్షల, డెబ్బై వేల రూపాయలను, కేంద్ర పునరావాస మంత్రిత్వ శాఖ మంజూరు చేసిందని తెలియ వచ్చింది.

ఇంతకు పూర్వమే సుమారు 500 సంస్థలకు 2.74 కోట్ల రూపాయలను సహాయం చేయడానికి పునరావాస శాఖ సంకల్పించింది. అందులో పదిలక్షల రూపాయలను గత ఏడాది మంజూరు చేసింది.

విమర్శలపట్ల సంజీవరెడ్డి వైఖరి

హైదరాబాద్, మార్చి 25—తన ప్రభుత్వంపై పత్రికలు విమర్శలు చేయడాన్ని తానెల్లప్పుడూ ఆహ్వానిస్తానని, అయితే, పత్రికలు ప్రభుత్వ విధానాలను నిష్పాక్షిక దృష్టితో సక్రమంగా విమర్శించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ అన్నారు.

అఖిలభారత కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శికి మంత్రి పదవి

భోపాల్: మార్చి 25—అఖిలభారత కాంగ్రెసు మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ తకర్ మల్ జైన్, కొత్త మంత్రివర్గంలో మంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ నేడు రాజభవన్‌లో శ్రీ జైన్ చేత ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ నెల 18, 19, 20 తేదీలలో మద్రాసులో రోడ్లపై చెల్లా చెదురుగా తోలుకుపోతున్న 250 పశువులను పట్టుకొని బందెల దొడ్డిలో పెట్టినట్టు మద్రాసు పోలీసు కమిషనర్ ప్రకటించారు.

గోవాను విముక్తిచేసిన శ్రీ నెహ్రూకు జోహార్లు

ఉథాంట్‌కు వేయిమంది పౌరుల మెమొరాండం

పణజి, మార్చి 25—గోవాలోని హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు సుమారు వెయ్యిమందికిపైగా సంతకాలుచేసిన ఒక మెమొరాండం, సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు సమర్పించబడింది.

భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, పోర్చుగీసు ప్రభుత్వ బానిసత్వం నుంచి తమను విముక్తిచేసి, స్వాతంత్ర్య పోరాటంలో చేసినందుకు ఆయనకు తమ జోహార్లు అర్పిస్తున్నామని ఆ మెమొరాండంలో తెలియచేశారు.

ఇండియా ప్రభుత్వం గోవాపై తీసుకున్న మిలిటరీ చర్యను అనేక దేశాలు జలపరచగా, కొన్ని దేశాలు ఈ చర్యను సమర్థించక పోవడం తమకు ఆశ్చర్య జనకంగా ఉన్నదని, గోవా సమస్యను పరిష్కరించడానికి, ఇండియా ప్రభుత్వం గత పదునాలుగేళ్ళుగా కృషిచేసిందని, కాని పోర్చుగీసు ప్రభుత్వం "సహించరానటువంటి అనంగీకారమైనట్టి వాదనలతో ఈ పరిష్కారానికి సామరస్య పూర్వకమైన ధోరణిని ప్రదర్శించిన కారణంగా, ఇండియా ప్రభుత్వం విధిలేక పోలీసు చర్యను గైకొన్నదని ఆ మెమొరాండంలో వివరించారు."

పోర్చుగీసు ప్రభుత్వం దృష్టిలో గోవా పౌరులు స్థానిక పౌరులుగా పరిగణింపబడినప్పటికీ, ఆ ప్రభుత్వ కాలంలో తగిన విద్యార్హతలుగల ఏ ఒక్క గోవాపౌరుడు డైరెక్టరు లేదా ఒక ప్రభుత్వశాఖకు అధికార పదవులను స్వీకరించి వుండలేదని ఆ మెమొరాండంలో వివరించారు.

గోవా ఒక రాష్ట్రమని, పోర్చుగీసు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రకటిస్తూ వుండేదని. అటువంటి తమ రాష్ట్రంలోని ప్రజలందరిని సర్వనాశనం చేసే నిమిత్తం, గోవా అంతటా వందలకొలది బాంబులు, ఇతర ప్రేలుడు సామగ్రి అమర్చి ఉంచారని, గోవా విముక్తి అనంతరం ఈ విషయం తేటతెల్లమైనదని వారు ఆ మెమొరాండంలో విశదీకరించారు.

సాలజార్ నియంత దుష్టపరిపాలన నుంచి భారత ప్రభుత్వం తమను విముక్తం చేసి గోవాలో శాంతి, సౌభ్యాలను పునఃస్థాపించినందుకు భారత ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు ఆ మెమొరాండంలో తెలియజేశారు.

అమెరికావారి విమర్శలు

ఇక 'ముగిసినట్టేనని'

శ్రీ బి. కె. నెహ్రూ వివరణ

మద్రాసు, మార్చి 25 — గోవా పై ఇండియా ప్రభుత్వం తీసుకున్న పోలీసు చర్యపై అమెరికావారి విమర్శలు ఇక ముగిసిన ప్లేనని ఇందుకు కారణం, అమెరికా నెట్ జనరల్ అరుంబురో ప్రకటించినట్టు వారు ఈ సమస్య నిజానిజాలను గురించి తెలుసుకొంటున్నారని అమెరికాలో మన రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బి. కె. నెహ్రూ హైదరాబాద్‌నుంచి విమానంలో నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు ఆయన ఇక్కడ రెండు రోజుల పాటు ఉంటారు.

కావలెను

తిరుపతి టి. టి. దేవస్థానంవారి ముద్రణాలయంలో "గ్రేడ్ I కంపోజిటర్" ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. 30 సంవత్సరాలలోపు వయస్సు కలిగి వున్న అభ్యర్థులు తమ దరఖాస్తులు 10-4-1962 లోపుగా టి. టి. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారికి పంపవలయును.

వేతనం స్కేలు: రూ. 41-2-65 ప్రభుత్వ రేట్ల ప్రకారం డి. ఏ. లు అదనం.

అర్హతలు; ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పంక్షిజీలోసహా గంటకు 2200 అక్షరాలను కూర్చగలిగి ఉండాలి. ఇంపోజింగ్‌లోను, డిస్‌ప్లాట్ వర్కులోను, అన్నిరకాల మేకప్‌లోను ప్రత్యక్షానుభవం వుండాలి. ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతం లేక తమిళ భాషలలో కంపోజింగ్ చేయగలిగి, ఏదైనా ప్రభుత్వ ముద్రణాలయంలోగాని, తదితర ధారీ ముద్రణాలయాలలోగాని పదేళ్ళ అనుభవం కలిగి ఉండాలి. మోనో కీ-బోర్డుమీద గంటకు 5000 అక్షరాలను కొట్టగలిగి మంచి ఫింగరింగ్ ఉన్నవారికి ప్రత్యేకత ఇవ్వబడుతుంది.

అవసరమైన పక్షంలో అభ్యర్థులు తమ స్వంత ఖర్చుమీద ఇంటర్వ్యూకు హాజరవ్వాలి. ఎన్నికయిన పక్షంలో ఉత్తర్వులు అందగానే అయిన వెంటనే ఉద్యోగంలో ప్రవేశించాలి. ఉన్నత విద్యార్హతలు అధికానుభవం వున్న వారికి ప్రత్యేకత చూపబడును.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
టి. టి. దేవస్థానం, తిరుపతి.

తంతి, తపాలా శాఖ
ఆంధ్ర సర్కిల్.

ఆంధ్ర సర్కిల్, తంతి, తపాల శాఖలోని వివిధ శాఖలలో గుమాస్తాల స్థాయిలో రిక్రూట్‌మెంటు చేసుకొనే నిమిత్తం, (స్టేలు రు. 110-4-150-5-175-ఇచి -6-205-ఇచి-7-240) 1962 జూన్ లో వివిధ కేంద్రాలలో పోటీ పరీక్షలు జరుపబడతాయి. ది 1-7-1962 వ తేదీ నాటికి 18, 21 సంవత్సరాల నడుమ వయస్సుగల వారు (షెడ్యూల్ కులాలకు, షెడ్యూల్ జాతులకు వయో నిబంధన 26 సంవత్సరాలు) అధికారయుతమైన ఒక యూనివర్శిటీ, లేదా బోర్డులో గాని కనీసం మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్షలలో పాల్గొనడానికి అర్హులు.

దరఖాస్తులు మాకు చేరవలసిన తేదీ అయిన 30-4-62 వ తేదీ నాటికి, మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరయినప్పటికి ఫలితాలు తెలియని వారు, మేము విధించిన నిబంధనల సంతృప్తికరంగా పూర్తి చేసిన వారు కూడ దరఖాస్తులను పంపవచ్చును.

అట్టి దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు తాత్కాలికంగా అనుమతింపబడతారు. వారు 1-8-1962 వ తేదీ నాటికి వారు ఉత్తీర్ణులైన పరీక్షకు సంబంధించిన ఋజువులను మాకు చూపించవలసి ఉంటుంది.

ఈ పరీక్షకు సంబంధించిన వివరాలు, దరఖాస్తు ఫారములను, ఒక్కొక్కటికి ఒక రూపాయి చెల్లించి, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ కార్యాలయంనుంచిగాని, లేక తంతి తపాలాశాఖ ప్రధాన కార్యాలయం, లేక సబ్ పోస్టాఫీసులనుంచిగాని పొందవచ్చును షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులవారు 25 నయాపైసలు చెల్లించిన దరఖాస్తు ఫారం, వివరాలు పొందవచ్చును.

మాచే నిర్ణయింపబడిన నిర్ణీత దరఖాస్తు ఫారములే తీసుకొనబడుతవి.

మీకు సమీపంలో నున్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యాలయంద్వారా హైదరాబాద్‌లోని పోస్టుమాస్టర్ జనరల్‌కు దరఖాస్తులు పంపాలి. 25-4-1962 వ తేదీ తరువాత ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికార్యాలయంవారు స్వీకరించే దరఖాస్తులు చెల్లనేరవు.

DA-1622(18)/61.

కిలో తూకముల నిర్బంధ వాడకం

1962 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి, వ్యాపారములో మెట్రిక్ తూకాలను తప్ప, మరేవిధమైన తూకములను ఉపయోగించినప్పటికి చట్టబద్ధం కాదని తెలియజేస్తున్నాము.

అందుచేత డీలర్లు అందరు తమ తమ వస్తువులను కిలోలలో తప్ప శేర్లలో విక్రయించరాదు.

1 శేరుకు బదులు	1 కిలో
1/2 శేరుకు బదులు	500 గ్రాములు
1/4 శేరుకు బదులు	200 గ్రాములు

మెట్రిక్ తూకాలు తేలికైనవి, ప్రయోజనకరమైనవి.

—డి. ఐ. పి. ఆర్., ఆంధ్రప్రదేశ్.

ఆకాశవాణి

బుధవారం, మార్చి 28

(శక 1883 చైత్ర

బూనోం ప్రభుత్వానికి అమెరికా కొత్త హెచ్చరిక

మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు కృషి చేయకపోతే తమ సహకారం వుండదని చెప్పినట్టు వార్త

వియన్‌టియన్, మార్చి 26—

లావోస్ తటస్థవాదులతోను, వామపక్షంతోను తిరిగి సంఘటనలు ప్రారంభమైతే దానికి మీరే బాధ్యత వహించవలసివుంటుందని మితవాద నాయకులకు తాను స్పష్టం చేశానని అమెరికా ఉప విదేశాంగమంత్రి శ్రీ అవెరిల్ హారిమన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ, లావోస్ సమస్య శాంతియుత పరిష్కారానికి సోవియెట్ యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని ఉద్ఘాటించారు.

ప్రిన్స్ సువర్ణపూమా నాయకత్వంలో శాంతియుత, సమైక్య, స్వతంత్ర లావోస్ ఆవిర్భవించగలదని అమెరికా విశ్వసిస్తున్నదని శ్రీ హారిమన్ పేర్కొన్నారు.

నేడు ప్రిన్స్ సువర్ణపూమా ఇక్కడకు వచ్చినప్పుడు మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుపై ఆయనతో మితవాద ప్రభుత్వం చర్చలు కొనసాగించేటట్టు చేయడానికి అమెరికా ప్రయత్నం తోడ్పడగలదని అభిజ్ఞ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

జనరల్ పూమీ నొసవాన్‌తో చర్చలు జరిపిన తరువాత అమెరికా ఉపవిదేశాంగ మంత్రి పై విధంగా తెలియజేశారు.

మితవాద ప్రభుత్వం మిశ్రమ ప్రభుత్వ స్థాపనపై సంప్రదింపులు జరపని పక్షంలో దానిని తాము సమర్థించమని శ్రీ హారిమన్ జనరల్ నొసవాన్‌కు విస్పష్టంగా చెప్పినట్టు తెలుస్తున్నది.

అమెరికాతో ఈ విషయంలో పూర్తిగా ఏకీభవిస్తున్న థాయిలెండ్ కూడా సమర్థించదని ఆయన చెప్పారట.

ప్రధానమైన రక్షణ, అంతరంగిక మంత్రిత్వశాఖలను మితవాద పక్షంవారు గాని, వామపక్షం వారుగాని స్వీకరించకూడదని తాను జనరల్ పూమీకి చెప్పానని శ్రీ హారిమన్ వెల్లడించారు.

ప్రిన్స్‌సువర్ణపూమా కమ్యూనిస్టుల ప్రాబల్యంలో వున్నారని అమెరికా భావించడం లేదని, మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు తాను చేయగలిగినంతా ఆయన (ప్రిన్స్ సువర్ణ) చేస్తారని శ్రీ హారిమన్ ఉద్ఘాటించారు.

ప్రిన్స్ సువర్ణపూమాకు లావోస్ ప్రధాని ఆహ్వానం

నేడిక్కడకు చర్చలకై రావలసిందిగా తటస్థ నాయకుడు ప్రిన్స్ సువర్ణ పూమాకు లావోస్ ప్రధాని ప్రిన్స్ బూనోం ఆహ్వానం పంపారని వియన్‌టియన్ రేడియో నిన్న ప్రకటించింది.

అమెరికా ఉప విదేశాంగమంత్రి శ్రీ హారిమన్ ఇక్కడనుంచి బయలుదేరిన గంటకు ఈ ప్రకటన జరిగింది.

రాజు సవంగ్‌వర్తన ఆదేశానుసారం ఈ ఆహ్వానం పంపబడింది.

బూనోమ్ ప్రభుత్వంతో హారిమన్ చర్చలు

విఫలమైనట్టు ప్రకటన

వియంటియన్, మార్చి 25—లావోస్ సంక్షోభానికి పరిష్కార మార్గం కనుగొనే నిమిత్తం ప్రధాని బూనోమ్ ప్రభుత్వం సభ్యులు అమెరికా దూర ప్రాచ్యవ్యవహారాల మంత్రి హారిమన్‌ల మధ్య జరిగిన సంభాషణలు విఫలమైనవని తాత్కాలిక విదేశాంగ మంత్రి సిసౌత్ ఇక్కడ ప్రకటించారు.

బూనోమ్ ప్రభుత్వం మధ్య, అమెరికన్‌ల మధ్య భేదాభిప్రాయాలు వున్నట్టు ఈ సంభాషణలు నిరూపించినవని కూడా ఆయన తెలియజేశారు.

ప్రిన్స్ సువర్ణపూమాను రక్షణ, అంతరంగిక శాఖలు అప్పగించడానికి బూనోమ్ ప్రభుత్వం నిరాకరించిందని దానివల్ల ఈ సంభాషణలు విఫలమైనవని ఆయనలన్నారు. తమ మంత్రివర్గంలో కీలకమైన శాఖలను సువర్ణపూమాకు అప్పగించలేదని కూడా ఆయన తెలియజేశారు.

ప్రిన్స్‌సువర్ణపూమా నాయకత్వాన వున్న ప్రభుత్వం వల్ల అమెరికన్‌లు సుముఖంగా వున్నారన్న విషయాన్ని శ్రీ హారిమన్ ధ్రువపరిచారని శ్రీ సిసౌత్ చెప్పారు.

ఈ విషయంలో లావోస్ ప్రభుత్వ నాయకులు, హారిమన్‌ల మధ్య తిరిగి సంభాషణలు జరగవని కూడా ఆయన అన్నారు.

సర్దుబాట్లు చేసుకొనడానికి నిరాకరించినందుకు బూనోమ్ ప్రభుత్వంపై ఆంక్షలు విధిస్తామని అమెరికన్‌లు ప్రకటించారా అని ప్రశ్నించగా 'లేదు' అని ఆయన సమాధానమిచ్చారు.

అవసరమని తాను భావిస్తే అటువంటి ఆంక్షలు విధించవలసింది ప్రెసిడెంట్ కెనెడీ అని తాను భావిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

పౌర విమానయాన శాఖ

పైశాఖకు చెందిన ఎయిర్ రూట్లు మరియు ఎయిరోడ్రోమ్ అర్గనైజేషన్‌లో ఒక ఎం. టి. ఫిట్టర్ కావలయును. ఈ పోస్టు మద్రాసులో వున్నది. మరియు యిది రిజర్వు చేయబడలేదు. వేతనము రు. 125-3-131-4-155 మరియు మామూలు అలవెన్సులు

అవసరమైన యోగ్యతలు : తమ మాతృభాషలో చదువుట, వ్రాయుట వచ్చి వుండవలెను భారీ వాహనాలు నడుపు ఒక డ్రైవింగ్ లైసెన్స్ కలిగియుండవలెను. పేరు గాంచిన ఆటోమొబైల్ రిపైర్ వర్క్‌షాప్‌లో ఫిట్టర్‌గా గాని, మెకానిక్‌గా గాని మూడు సంవత్సరములు అనుభవము కలిగియుండవలెను.

కోరబడే ఇతర యోగ్యతలు : పెంచి పిట్టరు పని నిర్వర్తించ గలిగియుండవలెను. ఇంగ్లీషు పరిజ్ఞానము.

వయఃపరిమితి : 21 - 30 సంవత్సరాలు. పెడ్యూలు కులాలు / జాతుల వారికి 5 సంవత్సరముల వరకు సడలించబడును.

దరఖాస్తులో వివరముగా పేరు, పుట్టిన తేదీ, వయస్సు, కులము, విద్య, సాంకేతిక యోగ్యతలు, అనుభవము మున్నగు వివరములు తెలియజేస్తూ, వాటికి సంబంధించి, ఆపెక్షు చేయబడిన నిదర్శనములతో కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాసు రీజియన్, మద్రాసు ఎయిర్‌పోర్ట్, మద్రాసు చిరునామాకు 1962 ఏప్రియల్ 14 వ తేదీ నాటికి చేరునటుల ఏ పౌరి. యోగ్యత గల అభ్యర్థులు పరీక్షకు, ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో పై కార్యాలయానికి హాజరు కావలసి వుంటుంది. షెడ్యూలు కులాలు/జాతుల అభ్యర్థులకు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వుల నమసరించి ప్రయాణపు ఖర్చులు యివ్వడం జరుగుతుంది. DA-100(68)/61



Printed and Published by K. L. N. Prasad at Andhra Print Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.

బొంబాయి గోవన్‌ల సభలో గందరగోళం

బొంబాయి, మార్చి 25—గోవాభాషా రాజకీయ, భాషా వ్యవస్థకు గురించి చర్చించడానికి నేడు బొంబాయిలో ఏర్పాటుచేసిన గోవన్‌ల సమావేశంలో పెద్ద గందరగోళం జరిగింది.

ఈ సమావేశంలో చర్చలు మరాఠీలో జరపాలా లేక కొంకణిలో జరపాలా అన్న సమస్యపై విభేదాలు రావడంతో గందరగోళం జరిగింది.

గోవా హిందూ సంఘంవారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ప్రారంభమైన తొలిగంటలోనే ఆవేశ కావేషాలు పెరిగాయి వక్తలను ఎగతాళి చేశారు. మరాఠీ, కొంకణి భాషావాదులు కొట్లాట పడుపుకున్నారు.

ఒకరు సభావేదికమంచి మైక్‌ను తొలగించారట. సభకు అధ్యక్షత వహించిన న్యాయవాది శ్రీ వి. ఎల్. సింబాల్ మాట్లాడితే ఎవ్వరికీ వినపడలేదట.

సభ్యులు తమకు ఇష్టమైన భాషలో మాట్లాడవచ్చునని నిర్ణయించగా సభ కొనసాగింది.

కొంకణి అధికారభాషగా గోవాను ఇండియన్ యూనియన్‌లో ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న ప్రతిపాదనను పెక్కుమంది వక్తలు బలపరచారు.

చిన్నకార్ల ఫ్యాక్టరీ

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా సూచన

రాంచి, మార్చి 25— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడిక్కడ మాట్లాడుతూ, చిన్న కార్ల ఫ్యాక్టరీని స్థాపించే పథకాన్ని తృతీయ ప్రణాళికలో మంజూరు చేయవచ్చునని సూచించారు.

ఆ పథకం ఆమోదింపబడిన తర్వాతనే ఫ్యాక్టరీని ఎక్కడ స్థాపించాలన్న సమస్యను పరిశీలించగలమని ఆయన అన్నారు.

ఏకపక్షంగా బ్రిటన్ ఆయుధ విసర్జన

ప్రతి అయిదుగురిలో ఒక్కరి సుముఖత్వం: సమితి సంఘం దర్యాప్తు

లండన్, మార్చి 25— బ్రిటన్ ఏకపక్షంగా అణ్వస్త్ర నిసర్జన చేయాలన్న ప్రతిపాదనపట్ల ప్రతి అయిదుగురిలో ఒక్కరు సుముఖత్వాన్ని వెల్లడించినట్టు ఐక్యరాజ్య సమితి సంఘంవారు జరిపిన దర్యాప్తులో వెల్లడైంది. ఈ సంఘంవారు తయారుచేసిన నివేదికను నేడు ప్రచురించారు.

ప్రశ్నావళి ద్వారా సమాచార సేకరణ జరిగిందని, దాదాపు అయిదులక్షలమంది బ్రిటిష్ ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని ఈ నివేదిక వివరిస్తున్నది.

ప్రశ్నావళిపంపిన ప్రతి 23 మందిలో 22 మంది నియురాదీకరణ చర్చలలో కమ్యూనిస్టు చైనా పాల్గొనాలన్న ప్రతిపాదనపట్ల ఆసుకూల్యాన్ని వ్యక్తపరచారు.

జపాన్ బాలల ప్రతినిధివర్గం

ప్రధాని నెహ్రూకు, పదవశతాబ్ది సైనిక దుస్తులు బహూకృతి

న్యూఢిల్లీ, మార్చి 26—జపాన్ సౌహార్ద ప్రతినిధివర్గం మొన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని, తమ దేశంలో పదవ శతాబ్దినాటి సైనికుడు ధరించే దుస్తులను బహూకరించారు.

ఈ ప్రతినిధి వర్గంలో ముగ్గురు బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు.

ప్రధాని నెహ్రూ, బహూకరించబడిన దుస్తులలోని కిరీటాన్ని వినోదార్థం ఆయన మనుమని తలపై పెట్టారు.

అనంతరం శ్రీ నెహ్రూ, ఆ దుస్తులను వస్త్రప్రదర్శనశాలలో ఉంచబడతవని ప్రకటించారు.

అల్జీరియా పరిస్థితి

ఓరాన్‌లో రహస్య సైనికోద్యమం, ఫ్రెంచి సైనికుల మధ్య తీవ్రంగా పోరాటం

ఓరాన్ మార్చి 26—

నిన్న ఇక్కడ ఫ్రెంచి సైనికులకు, రహస్య సైనికోద్యమంవారికి జరిగిన పోరాటంలో కనీసం ఇద్దరు మరణించారని, 38 మంది గాయపడ్డారని తొలి అధికారవార్తలవల్ల తెలుస్తున్నది.

ఫ్రెంచి సైన్యంలో ముగ్గురు గాయపడ్డారు. గస్తీ దళంలో ఒకరు మరణించారు, 15 గురు గాయపడ్డారు.

పౌరులలో ఒకరు మరణించారు, 20 మంది గాయపడ్డారు

అంతకు పూర్వం ఫ్రెంచి విమానం ఒకటి నగరానికి దగ్గరగా ఎగురుతూ రెండు సార్లు కాల్పులు జరిపింది.

ఫ్రెంచి సైనికులతో నడపబడుతున్న టాంకులు, ట్రక్కులు నేడు ఓరాన్ మధ్య భాగంలో ప్రవేశించాయి. యూరోపియన్ పౌరులు బస్సులతోను, బోల్తాపడిన కారులతోను వీధులలో అడ్డంకులు ఏర్పాటు చేశారు. నగరం మధ్య తీవ్రమైన కాల్పులు విని బడ్డాయి.

అల్జీరియా అంతటా 20 మంది మృతి

ఆల్జీర్స్, మార్చి 26—నిన్న ఆల్జీరియా అంతటా తీవ్రవాదులు జరిపిన దాడులలో 20 మంది మరణించారు, 68 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో 18 మంది ముస్లింలు. వీటిలో ఎక్కువ సంఘర్షణలు ఆల్జీర్స్‌లోనే సంభవించాయి. ఆల్జీర్స్ సంఘర్షణలలో 15 మంది ముస్లింలు చనిపోయారు.

బాబ్ ఎల్‌ఓడి పరిస్థితి

రహస్య సైనికోద్యమం కీలక ప్రాంతమైన బాబ్ ఎల్‌ఓడ్ నిన్న కూడా మిగతా ప్రాంతంతో సంబంధం లేకుండా చేయబడింది.

ఈ ప్రాంతంచుట్టూ సాయుధ శకటాలు, పదిపేల సైనికులు జాగ్రత్తగా కావలి కాస్తున్నారు.

అయితే గత రాత్రి రహస్య సైనికోద్యమానికి చెందిన ప్రముఖులు మారువేషాలతో తప్పించుకు పోయినట్టు తెలుస్తున్నది.

బయటినుంచి వచ్చిన యూరోపియన్‌లు బాబ్ ఎల్‌ఓడ్ ప్రాంతంలో వున్నవారికి ఆహార పదార్థాలను పంపారు. వీరు కావలి కాస్తున్న సైనికులను నిందిస్తూ వినాదాలు చేశారు.

నిన్న ఇంటింటా సోదా జరపడం కొనసాగింది. అనేక మందిని అరెస్టుచేయడం జరిగింది.

ఏలిస్ఫీవిల్‌లో నిన్న ఒక పానశాలలో బాంబు ప్రేలుడు ప్రమాదం సంభవించి 15 మంది ముస్లింలు గాయపడారు.

అల్జీరియా కొత్త హైకమిషనర్ హెచ్చరిక

అల్జీరియాలోని యూరోపియన్‌లు యుద్ధ[illegible]ను అం[illegible]వని పక్షంలో వారు పెద్ద పొరపాటు చేస్తున్నట్లు కాగలదని అల్జీరియా కొత్త హైకమిషనర్ క్రిస్టియన్ ఫీచెట్ నిన్న హెచ్చరించారు.

ఇప్పుడు తీసుకొన్న ఈ నిర్ణయాన్ని వీరు ప్రశ్నిస్తే, యావత్ప్రపంచం మిమ్మల్ని నిందిస్తుందని ఆయన రేడియోద్వారా ప్రసంగిస్తూ అన్నారు.

రష్యాతో దౌత్యసంబంధాలు : ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన

పారిస్, మార్చి 26— అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని రష్యా వట్టరీత్యా గుర్తించడంవల్ల రాయబార స్థాయిలో ఫ్రాంకో-సోవియెట్ సంబంధాలను కొనసాగించడం కష్టతరం కాగలదని ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ నేడొక ప్రకటనలో హెచ్చరించింది.

సంప్రదింపులకు స్వదేశానికి రావలసిందిగా మాస్కోలోని తన రాయబారిని ఫ్రెంచి ప్రభుత్వం పిలిచింది.

ఈ విషయమై మాస్కోతో సంప్రదింపలనిందిగా ఫ్రాన్సులోని సోవియెట్ రాయబారిని కోరడం జరిగింది.

జర్మనీలో బ్రిటిష్ సేనలు

శ్రీ మాంట్ గోమరీ వివరణ

లండన్, మార్చి 26—జర్మనీలోని బ్రిటిష్ సేనలను తగ్గించ కూడదన్న వారి మనస్తత్వం తనకు అర్థం కాలేదని యూరోపియన్ సమష్టిదళాల మాజీ ఉపప్రధాన సైన్యాధికారి ఫీల్డ్ మార్షల్ వైకౌంట్ మాంట్ గోమరీ మొన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుతం స్వయం రక్షణ శక్తి ఏర్పడిన యూరప్‌లోని ఒకభాగం రక్షణకు తాము తోడ్పడ్డామని ఆయన అన్నారు.

నైరోబి కార్మికుల సమ్మె ఉపసంహరణ

నైరోబి, మార్చి 26—నైరోబి పురపాలక సంఘంలో నాలుగు వేలమంది ఆఫ్రికన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ముగిసిందని కీన్యా పోలీసులు మొన్న ఇక్కడి చెప్పారు.

తమ వేతనాలను పెంచాలని, యూరోపియన్ అధికారులను తొలగించాలని కోరుతూ వారం రోజులపైగా వీరు సమ్మె చేశారు.

ఈ వివాదం పరిష్కారం కాకపోతే వచ్చే సోమవారంనుంచి దేశవ్యాప్తంగా సాధారణ సమ్మె చేస్తామని కీన్యా కార్మిక సమాఖ్య బెదిరించింది.

నాగ విద్రోహులను కాల్చివేసే అధికారం

సాయుధబలాలకు వున్నదని నెహ్రూ వివరణ

అయితే, ఈ విషయంలో జాగ్రత్త చూపాలని ప్రభుత్వం ఆదేశించినట్టు లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 26—

ఉత్తర కచార్‌లోని హాఫ్‌లాంగ్‌వద్ద గ్రామంపై ఈ మధ్య సాయుధులైన నాగ విద్రోహులు జరిపిన దాడి కేవలం దోపిడీలకు సంబంధించిన వ్యవహారమని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఈ విషయంలో కూడా దోపిడీలు మున్నగువాటి విషయంలో వలె వ్యవహరించాలని ఆయన అన్నారు.

నాగభూమికి సంబంధించిన రాజకీయ వ్యవహారంగా దీనిని ముడిపెట్టకూడదని, ఇది చాలా తీవ్రమైన విషయమని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ, ఇతరులు ప్రవేశపెట్టిన నాలుగు వాయిదా తీర్మానాలకు సమాధానంగా ఆయన సైవిధంగా అన్నారు.

ప్రధానమంత్రి వివరంగా ప్రకటన చేసిన తరువాత స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ వాయిదా తీర్మానాలకు అనుమతి ఇవ్వలేదు.

ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, దోపిడీలు, ఖూనీలు చేసేవారిని, ఇప్పు తగలబెట్టేవారిని కనపడగానే కాల్చివేయాలన్న ఒక సభ్యుని అభిప్రాయంతో ఏకీభవించారు.

సాయుధబలాలు నాగవిద్రోహులు కనపడగానే నరివేయడాన్ని విరోధిస్తూ ఇండియా ప్రభుత్వం ఎట్టి నిబంధనలు చేయలేదని ఆయన తెలియజేశారు.

దోపిడీ జరుపుతున్న వ్యక్తి కనిపిస్తే కాల్చివేయడం జరుగుతుందని, కాని నాగజాతివారిలో ఎవరు మిత్రులో, ఎవరు శత్రువులో వెంటనే కనుక్కోడం కష్టమని ఆయన వివరించారు.

మిత్రులైన నాగజాతి వారిని చంపడం మన అభిమతం కాదని, అందుచేత ఈ విషయంలో జాగ్రత్త వహించాలని రక్షక బలాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

ఇంతకుపూర్వం హాఫ్‌లాంగ్ సంఘటన జరిగిన తరువాత సభ్యులు ఈ సమస్యను సభలో ప్రస్తావించినప్పుడు చేసిన ప్రకటనకు అనుబంధంగా ప్రస్తుత వివరణ జరిగింది.

మార్చి 15 వ తేదీన నాగ విద్రోహులు కొందరు తుపాకులతో ఉత్తరకచార్ కొండలలోని కొన్ని గ్రామాలపై దాడి జరిపి 174 ఇళ్ళను తగలబెట్టారని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

సుమారు 700 మంది విద్యార్థులు రైతుప్రభుత్వ భవనాలలోను, స్కూళ్ళలోను తలదాచుకొన్నారని, ఈ దోపిడీలు జరిగిన ప్రాంతానికి కాలి నడకనతప్ప మరొకలా వెళ్ళడానికి వీలులేదని ఆయన వివరించారు.

ఫిజో ఇండియా వ్యతిరేక కార్య కలాపాలు

నాగ విద్రోహ నాయకుడు ఫిజో బ్రిటిష్ పౌరసత్వం స్వీకరించిన తరువాత ఆతని ఇండియా వ్యతిరేక కార్యకలాపాలు తగ్గినవని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, మొదట తాను ఇండియా పౌరుడన్న విషయాన్ని అంగీకరించడానికి ఇష్టపడనందున ఫిజో ప్రథమంలో బ్రిటిష్ పౌరసత్వాన్ని స్వీకరించలేదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఫిజో సాగిస్తున్న హీన కార్యకలాపాల విషయంలో ప్రస్తుతం ఎట్టి చర్య తీసుకొనాలని ప్రభుత్వం కోరడంలేదని అంతకు పూర్వం విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ తెలియజేశారు.

నాగజాతి తిరుగుబాటుదార్లకు విజ్ఞప్తి

విద్రోహచర్యలను విరమించి దేశ సౌభాగ్యానికి తోడ్పడాలని

షిల్లాంగ్, మార్చి 24— నాగప్రాంతం పరిపాలనసంస్థ సభ్యుడు శ్రీ హాకాషే పెమా అజ్ఞాత జీవితాన్ని విడనాడి, నాగ భూమి సర్వతోముఖాభివృద్ధి సాధనలో భాగస్వాములు కండి అని నాగ తిరుగుబాటుదార్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ వారారంభంలో ఆవో ప్రాంతంలో జరిగిన నాగిజాతి ప్రజల సమావేశంలో ప్రసంగిస్తూ, నాగిజాతి తిరుగుబాటుదార్ల వద్ద అధికారులు అవలంబిస్తున్న సామరస్య పూర్వక ధోరణిని దౌర్బల్యానికి చిహ్నంగా భావించరాదని శ్రీ పెమా అన్నారు.

కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను వచ్చే మే నుంచి సెప్టెంబరుకు వాయిదా వేస్తూ చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర హైకోర్టు స్టేట్ ఓరియట్ న్యాయస్థానం నిలిపివేసింది.

శ్రీ బెనిడిక్టోవ్‌కు "రెడ్ బానర్ ఆఫ్ లేబర్"

సోవియెట్ ప్రభుత్వంచే బిరుదు ప్రదానం

మాస్కో, మార్చి 25— ఇండియాలోని సోవియెట్ రాయబారి శ్రీ ఇవాన్ బెనిడిక్టోవ్‌కు "రెడ్‌బానర్ ఆఫ్ లేబర్" బిరుదును ప్రసాదించినట్టు సోవియెట్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

శ్రీ బెనిడిక్టోవ్ 60 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ బిరుదును బహూకరించినట్టు రష్యా ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది.

శ్రీ బెనిడిక్టోవ్ 1959 నుంచి ఇండియాలో రష్యా రాయబారిగా పనిచేస్తున్నారు. అంతకు ముందు ఆయన రష్యా వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసే వారు.

శ్రీ గాల్‌బ్రేత్‌కు అభినందన సభ

గుజరాత్ ముఖ్యమంత్రి స్వగృహంలో

అహమ్మదాబాద్, మార్చి 26—ఢిల్లీలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్‌ను గుజరాత్ ముఖ్యమంత్రి ఇక్కడి ఆయన స్వగృహానికి ఆహ్వానించి, అభినందన సభ జరిపారు.

ఈ అభినందన సమావేశానికి, మంత్రివర్గ సభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు తదితర ఉన్నతాధికారులు, పురప్రముఖులు విచ్చేశారు.

నిన్న ఉదయం శ్రీ గాల్‌బ్రేత్ నగరంలోని నీరసయ్యకి ఖనిదీ. జంతు ప్రదర్శనశాల. కంకారియా సరస్సు, 'బాలవాటిక' లను సందర్శించారు.

ధరవరలు

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, మార్చి 26—

సవరన్	98-37
బంగారం రెడీ	125-50
ఫార్వర్డ్	123-00
వెండి నూరు తులాలు	222-00
వెండి తులం	2-25

కలకత్తా బులియన్ మార్కెట్

కలకత్తా, మార్చి 26—

వెండి రెడి	215-60
వెండి ఫార్వర్డ్	213-10
సవరన్	99-00

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, మార్చి 26—

బంగారం రెడీ	122-25
ఫార్వర్డ్	122-45
వెండి రెడీ	218-20
ఫార్వర్డ్	217-10
సవరన్	97.00

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 26—

అముదం	164.25
వేరుశనగ	222-75
అవిసెగింజలు	36-00
పత్తిగింజలు	105-75

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 26—

బంగారం పాట్లా (10 గ్రాములు)	123-50
.. మాసా	124-00
సవరన్	101-00
వెండి 1 కి॥ గ్రా॥	220 00
.. 10 గ్రా॥	2-25

కొబ్బరికాయ ధరలు

విజయవాడ, మార్చి 26—

కొత్తవి వెయ్యి	195-00
పండువి ..	220-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

అంబాజీపేట, మార్చి 26—

గండేరా (1000 కి)	రు. 275-00
గండేరా చిన్నకాయ	రు. 225-00
గటగటా ..	రు. 262-00

అమలాపురం కొబ్బరికాయ ధరలు

అమలాపురం, మార్చి 26—

కొత్తవి వెయ్యి	165-00
పండువి ..	190-00

పసుపు ధర

విజయవాడ, మార్చి 26—

పాతది	పుట్టి 1 కి ..	235-00
కొత్తది	.. ..	225-00

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, మార్చి 26—

(76 కి: గ్రాం)

ఎన్.	కె. కె. ధాన్యం ..	34-00 30-50
అక్కుళ్ళు	.. ..	31-00 27-50
కిచిడి	.. ..	37-00 32-50
వంకసన్నాలు	..	33-00 30-00

విజయవాడ బియ్యం ధరలు

(100 కి॥ గ్రాం)

అక్కుళ్ళు బియ్యం	..	62-00 57-00
సన్నాలు	..	70-00 61-50

"విద్యార్థిదశలోనే వ్యక్తిత్వాన్ని పెంచుకోండి"

విద్యార్థులకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 26— విద్యార్థులు, విద్యార్థినులు స్కూల్సు, కాలేజీలలో తాము గడిపే కాలాన్ని సద్వినియోగపరుచుకొని, దేశ పౌరులుగా భవిష్యత్తులో తాము వహించవలసిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగల వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొనాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మొన్న ఇక్కడ ఉద్బోధించారు.

క్వీన్ మేరీ పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు అంతకంతకు ఎక్కువమంది బాలికలు చదువుకుంటున్నందుకు హర్షాన్ని ప్రకటించారు.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

ఈ క్రింద కనుబరచిన వాటిని సరఫరా చేయుటకుగాను ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనరుగారిచే 6-4-62 తేదీ సాయంత్రం 3 గం॥వరకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఆరోజు సాయంత్రం 3½ గం॥లకు తెరువబడును. కావలసిన వివరములు ఆఫీసు నుండి పొందవచ్చును.

సరఫరా గావించవలసినవి	చెల్లించవలసిన ధరావత్తు
1. 20 గాలన్ల ఫినాయిల్	రు. 20/-
2. 200 పౌన్ల బ్లీచింగ్ పౌడరు	రు. 20/-
3. 6 బోట్‌వాటర్ క్యాన్స్	రు. 10/-
4. 2 పౌన్ల టర్పెన్‌టైన్	రు. 2/-
5. 2 గ్రోసుల (4ozs.) పెన్ మూతిసీసాలు (కార్డులతో)	రు. 10/-
6. 2 గ్రోసుల (6ozs) చిన్న మూతిసీసాలు (కార్డులతో)	రు. 10/-

ఎమ్. ఎన్. చెన్నారెడ్డి,
కమీషనరు.

వేలము నోటీసు

శ్రీకాకుళంజిల్లా నరసన్నపేట పంచాయతీ సమితికి చెందిన మడపాం గ్రామములోగల సరుగుడుతోటలోని సుమారు 3,470 చెట్లను వేలంవేయు తేదీ 9-3-62 ది నుండి 9-4-62 తేదికి మార్చబడినది. ఇది వరకు ప్రచురమైన వేలం నోటీసులోని 4, 10 షరతులు మార్చబడినవి. వివరములు ఈ క్రింది ఎడ్రసువారివద్ద నుండి రు. 0-50 లు చెల్లించి పొందవచ్చును.

అడ్రసు :

ఎం. బ్రహ్మానందరావు B. V. Sc.,
బ్లాక్ డెవెలప్‌మెంట్ ఆఫీసరు,
పంచాయితీ సమితి, నరసన్నపేట,
శ్రీకాకుళంజిల్లా.